teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...   తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 242 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 3 జనవరి 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## రైతుభరోసాపై ముగిసిన కేబినెట్ సబ్ కమిటీ భేటీ

**తదుపరి సమావేశంలో తుది నిర్ణయానికి అవకాశం**



## హాస్టల్ బాత్రూంలలో రహస్య చిత్రీకరణ

### రాత్రి విద్యార్థినుల పెద్ద ఎత్తున నిరసనలు

**ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ సంఘాలు మద్దతుతో ఉద్రిక్తత**

**ఎంక్వైరీ కమిషన్ వేసినట్లు పోలీసులకు యాజమాన్యం వెల్లడి**



హైదరాబాద్, జనవరి 02 (తీన్మార్ న్యూస్): మహిళా విద్యార్థుల బాత్ రూమ్ కిటికీల నుంచి గుర్తు తెలియని దుండగులు వీడియోలు తీశారనే ఆరోపణలు రాష్ట్రంలో సంచలనంగా మారాయి. కాగా ఈ ఘటన ప్రముఖ సీఎంఆర్ కాలేజీలో చోటు చేసుకోవడంతో అందరి దృష్టి ఈ వివాదంపై ఉంది. అయితే ఎవరో వీడియోలు తీసినట్లు ఆనవాళ్లు కనిపించడంతో విద్యార్థినులు బుధవారం రాత్రి పెద్ద ఎత్తున

మిగతా 2 లో



# అన్నదాతలను వంచిస్తున్న ప్రభుత్వాలు



**ముందుకు రాని అన్నదాతలను గట్టెక్కించే ప్రయత్నాలు**

**కంటితుడుపు చర్యగానే ఆదుకునే ప్రయత్నాలు**

**విత్తనాల కొరత యధావిధిగా..**

**నకిలీ విత్తనాలు, మార్కెట్లో మోసాలు**



తెలంగాణ బ్యూరో, జనవరి 02 (తీన్మార్ న్యూస్): వ్యవసాయ సంక్షోభాన్ని అధ్యయనం చేసి, అన్నదాతలను గట్టెక్కించే ప్రయత్నాలు ఏవీ ముందుకు రావడం లేదు. హామీలన్నీ అటకెక్కుతున్నాయి. ఎన్నికల ముందు అన్ని పార్టీలు అన్నదాతల గురించి, వారి సమస్యల

మిగతా 2 లో

## కేసీఆర్ కుటుంబంపై ఎమ్మెల్యే కడియం సంచలన వ్యాఖ్యలు

**తెలంగాణను దోచుకున్నారని తీవ్ర ఆరోపణలు**



హైదరాబాద్, జనవరి 02 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంపై కాంగ్రెస్ నేత, ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. పదేళ్ల పాటు కేసీఆర్ కుటుంబం తెలంగాణను దోచుకున్నదని ఆరోపించారు. ఢిల్లీ లిక్కర్ కుంభకోణం కేసులో కవిత జైలుకు వెళ్లి వచ్చారు. ఫార్ములా ఈ-రేస్ కార్ కేసులో కేటీఆర్ కూడా జైలుకు వెళ్తారని సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కుటుంబంలోని వారంతా నిజాయితీ పరులైతే ఒక్కొక్కరిపై ఇన్ని కేసులు ఎందుకు

మిగతా 2 లో

## పర్యాటక కేంద్రాల ఖ్యాతి విశ్వవ్యాప్తానికై ప్రచారం

**ఆడియో విజువల్ - ఏవీని విడుదల చేసిన పర్యాటక శాఖ**



తెలంగాణ బ్యూరో, జనవరి 02 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని పర్యాటక కేంద్రాల ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసే ప్రక్రియను వేగవంతం చేసింది. అందులో భాగంగా టూరిజం ప్రమోషన్‌లో భాగంగా రూపొందించిన ప్రచార వీడియో (ఆడియో విజువల్ - ఏవీ)ని పర్యాటక శాఖ

మిగతా 2 లో

## ప్రకటించిన జాతీయ క్రీడా అవార్డులు 2024

**32 మంది క్రీడాకారులకు అర్జున అవార్డు**

**ఈ నెల 17న రాష్ట్రపతి చేతుల మీదుగా అందించనున్న అవార్డులు**



న్యూ ఢిల్లీ, జనవరి 02 (తీన్మార్ న్యూస్): జాతీయ క్రీడా అవార్డులను గురువారం ప్రకటించారు. ప్రపంచ చెస్ ఛాంపియన్ డి గుకేశ్, పారిస్ ఒలింపిక్స్‌లో డబుల్ మెడలిస్ట్ మను భాకర్, భారత హాకీ టీమ్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్, పారిస్ పారాలింపిక్స్‌లో గోల్డ్ మెడలిస్ట్ ప్రవీణ్ కుమార్‌లకు మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న

మిగతా 2 లో

**మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా**

## సావిత్రిబాయి పూలే జయంతి

**ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ**



తెలంగాణ బ్యూరో, జనవరి 02 (తీన్మార్ న్యూస్): 2023 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులు చేస్తుంది. అలాగే రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని కీలక నిర్ణయాలు తీసుకుంటుంది. ఇందులో

మిగతా 2 లో

## దేశంలో పరిస్థితులు చూస్తుంటే భయమేస్తుంది

**విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి**

**ట్విట్టర్ వేదికగా ఆసక్తికర వ్యాఖ్యలు**



.. వివరాలు 2లో



## కాంగ్రెస్ నిరంకుశ పాలనపై పోరాట స్ఫూర్తికి సలాం

**ఎక్స్ వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పోస్ట్**

ప్రాణ సమానులు బీఆర్ఎస్ తోబుట్టువులైన గులాబీ సైనికులందరూ గత ఏడాది కాలంగా కాంగ్రెస్ నిరంకుశ పాలన పై కనబరిచిన పోరాట స్ఫూర్తికి పేరుపేరునా ప్రతి ఒక్కరికి శిరస్సువంచి సలాం చేస్తున్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

తెలంగాణ బ్యూరో, జనవరి 02 (తీన్మార్ న్యూస్): గెలుపు ఓటములతో నిమిత్తం లేకుండా క్షేత్రస్థాయిలో కనబరిచిన కదనోత్సాహం రాష్ట్ర స్థాయిలో పని చేసే నాయకత్వంలో కూడా మాటలకందని స్థాయిలో కొండంత స్ఫూర్తి నింపిందని కేడర్ ను కేటీఆర్ అభినందించారు. తెలంగాణ గ్రామ గ్రామాన ఉన్న గులాబీ సైనికులు రాష్ట్ర ప్రజలపక్షాన విరామం

మిగతా 2 లో



## వరంగల్ అమ్మాయి విశిష్ట అర్జున అవార్డు క్రీడా పురస్కారం

**దీప్తి జివాంజికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు**

వరంగల్, జనవరి 02 (తీన్మార్ న్యూస్): తెలంగాణ అమ్మాయి, పారిస్ పారాలింపిక్స్ పతక విజేత దీప్తి జివాంజి అర్జున అవార్డుకు ఎంపికైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా దీప్తి జివాంజికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు

మిగతా 2 లో

## ఎమ్మెల్సీ కవిత విజ్ఞప్తిపై రాష్ట్ర పోలీస్ శాఖ సానుకూలత

**బీసీ సభకు అనుమతి మంజూరు**



.. వివరాలు 2లో

## టెట్ పరీక్ష నిర్వహణపై స్పష్టతను ప్రకటించాలని విజ్ఞప్తి

**అర్హులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలి**




తెలంగాణ బ్యూరో, జనవరి 02 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల నియామకాలపై ప్రత్యేక దృష్టి పెట్టి 2024 లో జాబ్ క్యాలెండర్ విడుదల

మిగతా 2 లో

## బూత్ నుండి జాతీయ అధ్యక్షుడి వరకు బీజేపీలో ఎన్నికలు

**జాతీయ కౌన్సిల్ సభ్యుల ఎన్నికలకై అధికారుల నియామకం**

న్యూ ఢిల్లీ, జనవరి 02 (తీన్మార్ న్యూస్): కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఇప్పటికే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించింది. అలాగే దేశవ్యాప్తంగా యాక్టివ్ మెంబర్షిప్ ను కూడా పూర్తి చేసింది. దీంతో సంక్రాంతి

మిగతా 2 లో

## మహిళలను ఆర్థిక బలోపేతానికి వినూత్న కార్యక్రమాలు

**మహిళా సంఘాల కోసం సంచార చేపల విక్రయ వాహనాలు సెర్ప్ కు మంత్రి సీతక్క ఆదేశాలు**



# అన్నదాతలను వంచిస్తున్న ప్రభుత్వాలు

మొదటి పేజీ తరువాయి

గురించి చర్చిస్తారు. అందమైన అబద్దాలను ఇంపుగా చెబుతారు. గద్దెనెక్కాక యధావిధిగా మర్చిపోతున్నారు. అందుకే దేశంలో వ్యవసాయరంగం లాభసాటిగా లేకుండా పోతోంది. రైతులకు సంబంధించి నిర్ణయాలు తీసుకోవడంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కిస్తున్నాయి. మద్దతు ధరల విధానం సక్రమంగా అమలు కావడం లేదు. దగాపడుతున్న అన్నదాతను ఆదుకునే ప్రయత్నాలు కేవలం కంటితుడుపు చర్యగానే ఉన్నాయి. సకాలంలో ఎరువుల అందవు. విత్తనాల కొరత యధావిధిగా ఉండనే ఉంటుంది. ఎరువులు, నకిలీ విత్తనాలు, మార్కెట్లో మోసాలను తట్టుకుని మనకు అన్నం పెడుతున్న రైతన్న విషయంలో ఏ ప్రభుత్వం అయినా న్యాయం చేయడం లేదు. నిలదీస్తే వారిని నిలువరిస్తున్నారు. దేశంలో గత మూడు దశాబ్దాల్లో నాలుగు లక్షల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఇటీవల సుప్రీంకోర్టు తనకందిన అధికారిక నివేదిక నుంచి పేర్కొంది. నివేదికలకెక్కని చావులను కూడా పరిగణన లోకి తీసుకుంటే ఈ ఆత్మహత్యల లెక్క ఏడు లక్షలకు పైబడే ఉంటుందని పరిశీలకుల అంచనా. వ్యవసాం ఒక ప్రధాన జీవన రంగంగా సాగుతున్న దేశంలో రైతుల పరిస్థితి ఇంత దుర్భరంగా ఉండడం చాలా బాధాకరం. కేంద్ర ప్రభుత్వం రైతుల కష్టాలను తీర్చకపోగా ఎరువుల ధరలను పెంచి, సహకార వ్యవస్థలను, మార్కెట్టు యార్డులను నిర్వీర్యపర్చి మరిన్ని ఇక్కట్లకు గురి చేస్తోంది. కేంద్రంలోని బిజెపి తాను అమలు చేస్తామని అనేకసార్లు వల్లించిన కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి తదితర 11 డిమాండ్లతో ఢిల్లీ సరిహద్దుల్లో రైతుల ఆందోళన కొనసాగుతోంది. రైతు నాయకుడు జగ్జిత్‌సింగ్ దల్లేవాల్ నవంబరు 26వ తేదీన నిరాహార దీక్ష చేపట్టి నెలరోజులు గడిచిపోయినా కేంద్రప్రభుత్వ పెద్దల్లో కనీస చలనం లేకపోవటం శోచనీయం. ఎండనక వాననక ఆరుగాలం చెమటోడ్చి కష్టించే అన్నదాతలకు ప్రకృతి వైపరీత్యాలతో ఎదురయ్యే సమస్యలు అన్నీ ఇన్నీ కావు. వాటికి అదనంగా దళారుల మోసాలు, మార్కెట్ ధర పతనాలు, రవాణా భారాలూ చేరి, కష్టాలూ కన్నీళ్లే దిగుబడులుగా వ్యవసాయాన్ని వ్యయభరితంగా మార్చేశాయి. ఈ దుర్భర స్థితి నుంచి రైతును రక్షించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ కష్టాలను మరింత పెంచుతు న్నాయి తప్ప, భరోసాగా నిలవటం లేదు. మోసకారి విధానాలతో అన్నదాతల ఉసురు పోసుకోవటం పాలకులకు పరిపాటిగా మారింది. రైతు దేశానికి వెన్నెముక అంటూ ఉపన్యాసాలు ఊదరగొట్టే ప్రభుత్వాలు ఆ వెన్నెముకను కర్కశంగా విరిచేసే చేతలకు తెగిస్తున్నాయి. చేసిన శ్రమకు, ఉత్పత్తికి కనీసంలో కనీసంగా ఖరీదు కట్టటం అనేది ఒక సాధారణ న్యాయం. కానీ, ఈ సాధారణ న్యాయం దశాబ్దాల తరబడి రైతులకు అందటం లేదు. పండించిన పంటలకు కనీస మద్దతు



ధర ఇవ్వాలన్న అంశానికి చట్టబద్ధత కల్పించటం ఇంకా ఎండమావిగానే ఉంది. వ్యవసాయరంగం సంక్షోభం నుంచి బయటపడటానికి గతంలో స్వామినాథన్ కమిషన్ కొన్ని సిఫార్సులు చేసింది. పంటలకు మద్దతు ధరను ఇవ్వాలని, సింగిల్ యూనిట్ ప్రాతిపదికన పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని, రైతులందరికీ బ్యాంకు రుణాలు ఇవ్వాలని, మార్కెట్ సదుపాయాలు పెంచాలని సూచనలు చేసింది. దశాబ్దం క్రితం వరకూ అధికారంలోకి రాక ముందు బిజెపి బలంగా వినిపించిన ఎన్నికల వాగ్దానాల్లో ఇవన్నీ ఉన్నాయి. గద్దెనెక్కాక ఆ హామీలను ఆవలకు విసిరేసి, రైతులకు పంగనామాలు పెట్టే పనికి సమాయత్తమైంది! ఉన్న రాయితీలను తీసేసి, మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి, కార్పొరేట్లకు లాభాలు చేకూర్చే దుస్సాహసానికి ఒడిగట్టింది. వాటిని వెనక్కి తీసుకోవాలని లక్షలాదిమంది రైతులు నెలల తరబడి, ఢిల్లీ సరిహద్దుల్లో చారిత్రాత్మక పోరాటం చేశారు. తప్పని పరిస్థితుల్లో మోడీ క్షమాపణలు చెప్పి, ఆ చట్టాలను రద్దు చేస్తున్నట్టు ప్రకటించినప్పటికీ, ఆ తరువాత ఈ మూడేళ్లలో రైతులను ఉద్ధరించే చర్య ఒక్కటంటే ఒక్కటీ చేపట్టలేదు. ఏడాదికి మూడు విడతలుగా విదిల్చే రూ.6 వేల సహాయాన్నే గొప్ప ఉపకారంగా మోడీ పరివారం చెప్పుకుంటోంది. అలాంటి అరకొర విదిలింపులతో దేశ వ్యవసాయ రంగానికి ఒరిగేది ఏమీ ఉండదు. రైతు సమస్యలపై అధ్యయనం చేసిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఇటీవల విడుదల నివేదిక కూడా దీనినే స్పష్టం చేస్తోంది. కనీస మద్దతు ధరకు గ్యారంటీ, రుణమాఫీ, పిఎం కిసాన్ నిధుల రెట్టింపు, బ్జడెట్లో వ్యవసాయరంగ వాటా పెంపు వంటి ప్రతిపాదనలు చేసింది. మోడీ ప్రభుత్వం తాను చెప్పుకుంటున్నట్టు రైతులకు ఇప్పటికే చాలా మేళ్లు చేసివుంటే- కొత్తగా ఈ ప్రతిపాదనలు ఎందుకు? రైతాంగం పట్ల కత్తి కట్టినట్టు వ్యవహరించే ధోరణికి బిజెపి ప్రభుత్వం ఇకనైనా స్వస్తి పలకాలి. రైతుల న్యాయమైన డిమాండ్లను తక్షణం నెరవేర్చాలి. భూములను కార్పొరేట్లకు కట్టబెట్టే ఉదారవాద ఆర్థిక విధానాలను విడనాడాలి. రైతు నిశ్చింతగా ఉండటానికి, వ్యవసాయ రంగం నిలబడటానికి ఎంఎస్ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలి. వీటి విషయంలో ఖచ్చితమైన నిబంధనలు రావాలి. అప్పనంగా రైతుల న ఉంచి భూములను లాక్కోవడం, వారికి అరకొరగా విదిల్చడం చేస్తున్నారు. మద్దతు ధరలు, ఎరువుల విధానం, మార్కెట్ల బలోపేతం వంటివన్నీ సక్రమంగా జరగాలి. భూములను అప్పనంగా గుంజుకునే విధానం పోవాలి. లాఠీఛార్జీలు చేయడం, వారిని రోడ్డెక్కించే బరితెగింపు పనులు ఇకముందు సాగకుండా చూడాలి. పారిశ్రామిక వేత్తలకు భూములు కావాలంటే బహిరంగ వేలంలో కొనుగోలు చేసుకునేలా కఠిన చట్టాలు తీసుకుని రావాలి. ఇలా చేస్తే తప్ప అన్నదాత మనుగడ సాగదు.

## దేశంలో పరిస్థితులు చూస్తుంటే భయమేస్తుంది

తెలంగాణ బ్యూరో, జనవరి 02 (తీన్మార్ న్యూస్): దేశంలో పరిస్థితులు చూస్తుంటే నిజంగా భయమేస్తుందని విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి అన్నారు. దేశాన్ని చూస్తుంటే భయమేస్తోందన్న ప్రముఖ ఆర్థిక వేత్త, నోబెల్ గ్రహీత అమర్త్యసేన్ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ ట్విట్టర్ వేదికగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మతం పేరుతో సామాన్యప్రజలను (బాగా చదువుకున్న వాళ్ళను కూడా)మభ్యపెట్టి, రెచ్చగొట్టి ఓట్లు కొల్లగొట్టి అధికారంలోకి వచ్చి ధనవంతులను అందలం ఎక్కించి పేదోళ్లను మధ్య తరగతి ప్రజలను పట్టించుకోకపోడం(నాణ్యమైన విద్య, వైద్యం, జీవనోపాదులు ఇవ్వకపోడం) లాంటివి చేస్తున్నారని అన్నారు. అలాగే దేశంలో రాజకీయనాయకుల అబద్దాలు, పిచ్చి పరిపాలన, లంచగొండితనం, డబ్బును విదేశాలలో దాచుకోడం, ఎదుటి రాజకీయ పార్టీలను చంపి తామే ఉండాలనుకోడం, ప్రజలలో పిచ్చి స్వార్ధం, కులతత్వం, మూఢ నమ్మకాలు, క్రమశిక్షణ క్షీణించడం లాంటివి అన్నీ చూస్తుంటే నిజంగా భయమేస్తుందని ఆకునూరి రాసుకొచ్చారు.

## ఎమ్మెల్సీ కవిత విజ్ఞప్తిపై రాష్ట్ర పోలీస్ శాఖ సానుకూలత

హైదరాబాద్, జనవరి 02 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విజ్ఞప్తిపై రాష్ట్ర పోలీస్ శాఖ సానుకూలంగా స్పందించింది. హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద గురువారం చేపట్టబోయే బీసీ సభకు అనుమతి మంజూరు చేసింది. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు సభ నిర్వహించుకోవడానికి అనుమతులు జారీ చేశారు. ఇదిలా ఉండగా కవిత చేపట్టే ధర్నాకు సర్పంచ్‌ల సంఘం జేఏసీ, తెలంగాణ విద్యార్థి జేఏసీ మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ బీసీ మహాధర్నాకు జిల్లాల నుంచి భారీ స్పందన లభిస్తోందని చెప్పారు. బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో భారీ ధర్నా చేపడుతున్నట్లు ప్రకటించారు.

## టెట్ పరీక్ష నిర్వహణపై స్పష్టతను ప్రకటించాలని విజ్ఞప్తి

మొదటి పేజీ తరువాయి




చేసిన విషయం తెలిసిందే. కాగా ఈ క్యాలెండర్ ప్రకారం 2025 జూన్‌లో డిగ్రీ కళాశాల అధ్యాపకుల నియామకాలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ నియామక ప్రక్రియలో పాల్గొనడానికి అభ్యర్థులు అర్హత పొందవలసిన పరీక్ష, తెలంగాణ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టీజి సెట్) 2025 జనవరి నెలలో నోటిఫికేషన్ జారీ చేసి, మేలో పరీక్ష నిర్వహించి, జూన్ నాటికి అర్హత కలిగిన అభ్యర్థులకు సర్టిఫికెట్ అందించాలని అభ్యర్థులు కోరుతున్నారు. ఇది ఒక అర్హత పరీక్ష కాబట్టి గతంలో టీఎస్ టెట్ నిర్వహించి డీఎస్సీ 2024, మరియు 2025 డీఎస్సీ నిర్వహిస్తున్నారు. కాబట్టి అదేవిధంగా టిజిసెట్ 2025 నిర్వహించి డిఎల్ 2025 నోటిఫికేషన్ ఇవ్వాలని అభ్యర్థులు కోరుకుంటున్నారు. ఈ రకంగా పరీక్ష నిర్వహిస్తే రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 1500 మంది కొత్త అభ్యర్థులకు అవకాశాలను అందించిన వారు అవుతారని అభ్యర్థులు కోరుతున్నారు. డిగ్రీ కళాశాలలు విశ్వవిద్యాలయాలు, మరియు ఇంజనీరింగ్ కళాశాలల్లో అధ్యాపకుల నియామకానికి సెట్/నెట్ లేదా పీహెచ్‌డీ అర్హతను తప్పనిసరిగా అమలు చేస్తున్నందున, అభ్యర్థులందరూ ఈ పరీక్షకు ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. అభ్యర్థులు, టీఎస్ సెట్ 2025 నోటిఫికేషన్ త్వరగా విడుదల చేసి, పరీక్ష నిర్వహణపై స్పష్టమైన సమయం ప్రకటించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇది వారి భవిష్యత్తు అవకాశాలను మెరుగుపరచడంలో ముఖ్యమైన అడుగు అవుతుందని అభిప్రాయపడ్డారు.

## వరంగల్ అమ్మాయి విశిష్ట అర్జున అవార్డు క్రీడా పురస్కారం

మొదటి పేజీ తరువాయి

తెలిపారు. పారాలింపిక్స్‌లో భారత్ తరఫున కాంస్య పతకం సాధించిన తెలంగాణ యువ అథ్లెట్, వరంగల్ జిల్లా ముద్దుబిడ్డ దీప్తి జీవాంజి విశిష్ట క్రీడా పురస్కారం అర్జున అవార్డు 2024కు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. అంతర్జాతీయ, జాతీయ క్రీడల్లో సత్తా చాటే యువ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ప్రజా ప్రభుత్వ స్పోర్ట్స్ పాలసీలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి దీప్తికి రూ.1 కోటి నగదు బహుమతితో పాటు గ్రూప్-2 స్థాయి ప్రభుత్వ ఉద్యోగం, వరంగల్‌లో 500 గజాల స్థలం కేటాయించిన విషయం తెలిసిందే. తెలంగాణ యువ క్రీడాకారులు మరింతగా రాణించాలని, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, రాష్ట్ర వ్యాప్తంగా నిర్మితం కానున్న స్పోర్ట్స్ కాంప్లెక్సులు అందుకు దోహదపడతాయని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే, క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డుకు ఎంపికైన గుకేష్ (చెస్), హర్మన్ ప్రీత్ సింగ్ (హాకీ), ప్రవీణ్ కుమార్ (ప్యారా అథ్లెటిక్స్), మను బాకర్ (షూటింగ్)లకు సైతం సీఎం రేవంత్ కంగ్రాట్స్ చెప్పారు. వీరితో పాటు 2024కు సంబంధించి వివిధ క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అర్జున, ద్రోణాచార్య అవార్డులకు ఎంపికైన క్రీడాకారులు, కోచ్‌లకు కూడా రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.


## కాంగ్రెస్ నిరంకుశ పాలనపై పోరాట స్ఫూర్తికి సలాం

మొదటి పేజీ తరువాయి



ఎరుగని పోరాటం చేస్తున్నారని, అబద్ధాల పునాదులపై అధికారంలోకి వచ్చిన ఈ తుగ్లక్ పాలన వల్ల కష్టకాలంలో ఉన్న రైతుల పక్షాన మీరు పోరాడారని గుర్తు చేశారు. నేతన్నల గొంతుకై మీరు నిలిచారని, మహిళా సమస్యలపై మీరు గర్జించారని బడుగు బలహీనవర్గాల ప్రజల గళమయ్యారని, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల పక్షాన సమరభేరి మోగించారని ప్రశంసించారు. నిరుద్యోగుల హక్కుల కోసం కాంగ్రెస్ సర్కారును నిలదీశారని, ఎన్నికల్లో ఇచ్చిన గ్యారెంటీల గారడీని ప్రజాక్షేత్రంలో ఎండగట్టారని, మూసీలో మూటలవేట నుంచి లగచర్ల లడాయి వరకూ అన్యాయం జరిగిన ప్రతిచోటా బాధితుల పక్షాన మీరు కొట్లాడారని అభినందించారు. తెలంగాణ ప్రజల గుండెచప్పుడును అడుగుడుగునా మీరు ప్రతిధ్వనించారని, తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేందుకు మీరు చేసిన పోరాటాలు చరిత్రపై చెరగని సంతకాలని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను అత్యంత సమర్థంగా తిప్పికొట్టిన సందర్భాలు ఈ పోరాటపథంలో నిలిచి ఉండే మైలురాళ్లుగా అభివర్ణించారు. తెలంగాణ ప్రజల కోసం గల్లీ నుంచి ఢిల్లీ దాకా అసమర్థ, అనాలోచిత కాంగ్రెస్ విధానాలపై బీఆర్ఎస్ శ్రేణులు మోగించిన జంగ్ సైరన్ ముఖ్యమంత్రికి ముచ్చెమటలు పట్టించిందన్నారు. మీ అలుపెరగని పోరాటాల వల్లే అదానీ ఆశజూపిన రూ.100 కోట్లను ప్రభుత్వం వెనక్కి ఇవ్వాల్సి వచ్చిందని చెప్పుకొచ్చారు. లగచర్ల లడాయి యావత్ దేశం ముందు నియంతృత్వ కాంగ్రెస్ ను దోషిగా నిలబెట్టిందన్నారు. ఎన్నో అక్రమ కేసులు పెట్టినా ప్రభుత్వం ఎంత వేధించాలని చూసినా మొక్కవోని ధైర్యంతో మీరు నిలబడ్డ తీరు అపూర్వం, అసాధారణం, చారిత్రాత్మకమని కొనియాడారు. దశాబ్దాలపాటు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కుక్కలు చింపిన విస్తరిలా మార్చే కాంగ్రెస్ కుట్రలను అడుగడుగునా ప్రశ్నిద్దాం ! నిలదీద్దామని, అడ్డుకుందామని పిలుపునిచ్చారు. మన పార్టీకి పునాది రాళ్లు మీరేనని, మన బీఆర్ఎస్ కు మూలస్తంభాలు మీరేనని, మన గులాబీ జెండాకు వెన్నుముక మీరేనన్నారు. పార్టీ తరఫున నిలబడి, కలబడే నేటి అలుపెరగని పోరాట యోధులే రేపటి తెలంగాణ రాజకీయ ముఖచిత్రంపై బీఆర్ఎస్ పక్షాన మెరిసే వజ్రాయుధాలని కేటీఆర్ పేర్కొన్నారు. గులాబీ సైనికులందరికీ గుండెల నిండా మరోసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళలను ఆర్థిక బలోపేతానికి వినూత్న కార్యక్రమాలు




హైదరాబాద్, జనవరి 02 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలను తీసుకొస్తుంది. ఇందులో భాగంగా మహిళలతో వివిధ వ్యాపారాలు చేయించేలా శిక్షణ ఇప్పిస్తూ వారి సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా సంచార చేపల విక్రయ వాహనాలను మహిళా సంఘాల కోసం పంచాయతీ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదేశాలతో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) సిద్ధం చేసింది. ఈ వాహనాలను నేడు మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. కాగా మొదట జిల్లాకు ఒకటి చొప్పున మొత్తం 32 వాహనాలను ఇవ్వాలని భావించిన ప్రభుత్వం ప్రజా భవన్ వేదికగా ఉదయం 9.30 గంటలకు వాహనాలను తొలి విడతలో 25 వాహనాలను లబ్దిదారులకు మంత్రి సీతక్క అందచేయనున్నారు. కాగా ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశారు.

**జిల్లాకు ఒకటి చొప్పున 32 వాహనాలు**

జిల్లాకు ఒకటి చొప్పున మొత్తం 32 వాహనాలను మహిళా సంఘాల కోసం తయారు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. రూ. 10 లక్షల విలువ గల ఈ వాహనాలను కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి మత్స్య యోజన పథకం తో అనుసంధానం చేసి 60 శాతం సబ్సిడీతో నాలుగు లక్షల రూపాయలకే మహిళా సంఘాలకు కేటాయించనున్నారు. ఈ నాలుగు లక్షల రూపాయలను సైతం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) బ్యాంకుల నుంచి వడ్డీ లేని రుణాలను ఇప్పించనుంది. ఇప్పటికే, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ఇందిరా మహిళా బజార్ లను ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల ఉత్పత్తులను విక్రయించేలా ప్రోత్సాహాన్ని అందిస్తుంది.

## హాస్టల్ బాత్రూంలో రహస్య చిత్రీకరణ

మొదటి పేజీ తరువాయి

నిరసనలు తెలిపారు. ఈ క్రమంలోనే ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాలు విద్యార్థులకు మద్దతుగా నిలవడంతో బుధవారం రాత్రి సీఎంఆర్ కాలేజీలో ఉద్రిక్త వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. అయితే ఈ ఘటనపై వెంటనే స్పందించిన కాలేజీ యాజమాన్యం ఓ ఎంక్వైరీ కమిషన్ వేసినట్లు పోలీసులకు తెలిపింది. కానీ విద్యార్థుల ఎంతకు తగ్గకపోవడం, వార్డెన్ ప్రీతి రెడ్డి పై అనుమానంతో పాటు ఆరోపణలు చేయడంతో గురువారం సాయంత్రం ఆమెను అరెస్ట్ చేశారు. అలాగే బాలికల హాస్టల్ బాత్ రూమ్ పక్కే వంట సిబ్బంది రూమ్ ఉండటంతో వాళ్లే వీడియోలు తీసి ఉంటారని విద్యార్థినులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీంతో పోలీసులు ఈ కోణంలో కేసు నమోదు చేసుకుని సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు.

## కేసీఆర్ కుటుంబంపై ఎమ్మెల్యే కడియం సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

ఉన్నాయని ప్రశ్నించారు. 2014లో కేసీఆర్ కుటుంబానికి ఉన్న ఆస్తి ఎంత ఇప్పుడు ఆయన కుటుంబానికి ఉన్న ఆస్తి ఎంతో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఇన్ని వేల కోట్లు ఎలా సంపాదించారని అడిగారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో కేసీఆర్, హరీష్ రావు అనేక విధాలుగా తప్పులు చేశారని ఆరోపణలు గుప్పించారు. గొప్పలకు పోయి ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ప్రతీ పథకంలోనూ అక్రమాలు చేశారని అన్నారు. దళితబంధు, రైతుబంధు ఇలా అనే పథకాల్లో అక్రమాలు చేశారని ఆరోపించారు. దళితబంధులో కమీషన్ తీసుకొని ఇప్పుడు నీతులు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని మండిపడ్డారు. తాను ఎక్కడైనా తప్పుచేస్తే ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు. ఇకనైనా సాక్ష్యాలు లేకుండా ఆరోపణలు చేయడం మానుకోవాలి అని రిక్వెస్ట్ చేశారు.

## పర్యాటక కేంద్రాల ఖ్యాతి విశ్వవ్యాప్తానికై ప్రచారం

మొదటి పేజీ తరువాయి

గురువారం విడుదల చేసింది. ప్రపంచ నలుమూలాల నుంచి పర్యాటకులను ఆకర్శించడమే లక్ష్యంగా సహజమైన ప్రకృతి అందాలు, వారసత్వ కట్టడాలను ఈ వీడియోలో పొందుపర్చారు. తెలంగాణ ఏ వెయిట్స్ యూ అనే పేరుతో రూపొందించిన 58 సెకన్ల నిడివి గల ఈ ప్రమోషనల్ వీడియోలో జోడేఘాట్ లోయ, నల్లమల అమ్రాబాద్ టైగర్ రిజర్వ్, కిన్నెరసాని వైల్డ్ లైఫ్ శాంక్చురీ, కుమ్రం భీం ప్రాజెక్ట్, ఎస్ఆర్ ఎస్పీ (నందిపేట) బ్యాక్ వాటర్స్, ప్రపంచ వారసత్వ ప్రదేశంగా యునెస్కో పొందిన రామప్ప ఆలయం, ప్రపంచ పర్యాటక సంస్థ (యూఎన్‌డబ్ల్యూటీవో) చే బెస్ట్ టూరిజం విలేజ్‌గా గుర్తింపు పొందిన భూదాన్ పోచంపల్లి, యాదగిరిగుట్ట ఆలయం, ఘనపురం కోటగుళ్ళు, పాండవుల గుట్ట, నాగార్జునసాగర్, ఘనపురం చెరువు, వంటి అద్భుతమైన పర్యాటక ప్రదేశాలు ఉన్నాయి. త్వరలోనే మరిన్ని పర్యాటక ప్రాంతాలకు చెందిన వీడియోలను రూపొందించబోతున్నారు. వాటిని సోషల్ మీడియా, మీడియాలోనూ విస్తృత ప్రచారం చేయడం జరుగుతుందని శాఖ అధికారులు తెలిపారు. తెలంగాణను టూరిజం హబ్‌గా చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది.

## ప్రకటించిన జాతీయ క్రీడా అవార్డులు 2024

మొదటి పేజీ తరువాయి

అవార్డును అందజేయనున్నారు. 32 మంది క్రీడాకారులకు అర్జున అవార్డు ఇవ్వనున్నారు. వారిలో అథ్లెట్లు జ్యోతి యర్రాజి మరియు అన్నూ రాణి, బాక్సర్లు నీతూ మరియు సావీటీ, చెస్ క్రీడాకారిణి వంటికా అగర్వాల్, హాకీ క్రీడాకారిణులు సలీమా టెటే, అభిషేక్, సంజయ్, జర్మన్‌ప్రీత్ సింగ్ మరియు సుఖజీత్ సింగ్ ఉన్నారు. పారా ఆర్చర్ రాకేష్ కుమార్, పారా అథ్లెట్లు ప్రీతి పాల్, జీవన్‌జీ దీప్తి, అజీత్ సింగ్, సచిన్ ఖిలారీలకు కూడా అర్జున్ అవార్డు దక్కనుంది. వెటరన్ అథ్లెట్ సుచా సింగ్ మరియు వెటరన్ పారా స్విమ్మర్ మురళీకాంత్ పేట్కర్‌లను అర్జున అవార్డులతో (జీవితకాలం) సత్కరించనున్నారు. పారా షూటింగ్ కోచ్ సుభాష్ రాణా, షూటింగ్ కోచ్ దీపాలీ దేశ్ పాండే, హాకీ కోచ్ సందీప్ సాంగ్వాన్, బ్యాడ్మింటన్ కోచ్ ఎస్ మురళీధరన్, ఫుట్‌బాల్ కోచ్ అర్మాండో ఆగ్నెలో కొలాకోలకు ద్రోణాచార్య అవార్డును అందజేయనున్నారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియాకు రాష్ట్రీయ ఖేల్ ప్రోత్సాహన్ పురస్కారం ఇవ్వబడుతుంది. చండీగఢ్ యూనివర్సిటీ, లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ మరియు అమృత్‌సర్‌లోని గురునానక్ దేవ్ యూనివర్సిటీలు మౌలానా అబుల్ కలాం ఆజాద్ ట్రోఫీని పొందుతాయి. ఈ నెల 17న రాష్ట్రపతి భవన్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డులు అందుకోనున్నారు. అవార్డుల ఎంపిక కమిటీకి మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ (రిటైర్డ్) వి. రామసుబ్రమణియన్ మరియు ప్రముఖ క్రీడాకారులు, క్రీడా జర్నలిజంలో అనుభవం ఉన్న వ్యక్తులు మరియు క్రీడా నిర్వాహకులు నేతృత్వం వహించారు.

## మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా సావిత్రిబాయి పూలే జయంతి

మొదటి పేజీ తరువాయి

భాగంగా పలు పేర్ల మార్పులతో పాటు రాష్ట్ర గీతం, తెలంగాణ తల్లి విగ్రహం రూపు తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా మార్పులు చేసినట్లు తెలిపింది. కాగా తాజాగా కూడా తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గురువారం సాయంత్రం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో నేడు (జనవరి 3)న సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా తెలంగాణ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్వహించనున్నారు.

## బూత్ నుండి జాతీయ అధ్యక్షుడి వరకు బీజేపీలో ఎన్నికలు

మొదటి పేజీ తరువాయి

పండుగ లోపు బూత్ అధ్యక్షుడి నుంచి జాతీయ అధ్యక్షుడి వరకు సంక్రాంతి లోపు ఎన్నిక జరగనుంది. ఈ క్రమంలో వివిధ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ కౌన్సిల్ సభ్యుల ఎన్నికల కోసం ఎన్నికల అధికారులను నిర్ణయించింది. ఈ మేరకు గురువారం 29 మందితో కూడిన లిస్టును బీజేపీ కేంద్ర కార్యాలయం విడుదల చేసింది. అందులో గుజరాత్‌కు కేంద్రమంత్రి భూపేంద్ర యాదవ్, కర్ణాటకకు కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, ఉత్తరప్రదేశ్‌కు కేంద్రమంత్రి పీయూష్ గోయల్, బీహార్‌కు కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, మధ్యప్రదేశ్‌కు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్, తెలంగాణ కు కేంద్ర మంత్రి శోభ కరంద్‌లాజే ను ఎన్నికల అధికారిగా నియమించారు.

## రైతుభరోసాపై ముగిసిన కేబినెట్ సబ్ కమిటీ భేటీ

### తదుపరి సమావేశంలో తుది నిర్ణయానికి అవకాశం

హైదరాబాద్, జనవరి 02 (తీన్మార్ న్యూస్): రైతుభరోసాపై ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ భేటీ ముగిసింది. గురువారం సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రివర్గ ఉప సంఘం సమావేశం అయింది. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు హాజరైన ఈ భేటీలో రైతు భరోసా విధివిధానాలపై ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. రైతు భరోసా విధివిధానాలపై శనివారం జరగబోయే రాష్ట్ర కేబినెట్ సమావేశంలో ఫైనల్ నిర్ణయం తీసకునే ఛాన్స్ కనిపిస్తోంది. రైతు భరోసా విషయంలో ఇప్పటికే ప్రజలు, వివిధ సంస్థల నుంచి ప్రభుత్వం పలు సూచనలను స్వీకరించిది. ఈ క్రమంలో ఎలాంటి శరతులు లేకుండా రైతు భరోసాను అమలు చేయాలని కొందరు, పాక్షికంగా ఆంక్షలు ఉండాలని మరికొంత మంది తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నది అనేది జనవరి 04 వరకు వేచి చూడాల్సిందే.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## భారత్ కనకమహాలక్ష్మి...

భారతీయులకు బంగారం సంపదకు చిహ్నం. బంగారం సంపద, హోదా, ప్రతిష్ట, పెట్టుబడి, సంప్రదాయం, మతం మొదలైన వాటితో ముడిపడి ఉంటుంది. భారతీయ మహిళలు కూడా బంగారాన్ని ఇష్టపడతారు. భారతీయ సాంప్రదాయంలో బంగారానికి మహిళుల అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. చాలా కార్యక్రమాల్లో మహిళలు చాలా దుస్తులు ధరిస్తారు. కష్టకాలంలో బంగారం కొని ఉంచుతారు. అదేవిధంగా ప్రపంచ గోల్డ్ కౌన్సిల్ ప్రకారం.. భారతీయ మహిళల వద్ద ఉన్న మొత్తం బంగారం 24,000 టన్నులు. ప్రపంచంలోని మొత్తం బంగారం నిల్వల్లో ఇది 11 శాతం అభరణాల రూపంలో ఉన్నట్లు తెలుస్తోంది.ప్రతి ఇల్లు బంగారమేనా అనే అనుమానం వస్తుంది గ్యారంటీగా. కనకమహాలక్ష్మి కేరాఫ్ అడ్రస్ ఇండియానేమో అనిపిస్తుంది. భారతీయులకు బంగారం అంటే ఎంత ఇష్టమో, అసలు గోల్డ్ అనేది ఎలా ఎమోషన్ గా మారిందో అర్థమవుతుంది. మన దగ్గరున్న బంగారంపై చేసిన ఓ సర్వే.. కళ్లు జిగేల్ మనిపించేలా చేశాయి. ఇంతకీ ఆ సర్వేలో ఏముంది? మహిళలు మహారాణులే కాదు బంగారు రాణులు అంటూ మొదలైన చర్చ,,రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహా పలు దేశాలకు చెందిన సెంట్రల్ బ్యాంకులు పెద్ద ఎత్తున బంగారాన్ని కొనుగోలు చేస్తున్నాయి.ఒక్క జులై నెలలోనే సెంట్రల్ బ్యాంకులు 37 టన్నుల పసిడిని కొనుగోలు చేశాయని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ తాజా నివేదిక తెలిపింది.పోలండ్, తుర్కియే, ఉజ్బెకిస్తాన్, చెక్ రిపబ్లిక్ దేశాలు కూడా బంగారాన్ని కొనుగోలు చేశాయి.కొన్ని దేశాలు భారీగా పుత్తడిని కొంటుంటే, మరికొన్ని దేశాల సెంట్రల్ బ్యాంకులు విక్రయిస్తున్నాయి.రష్యా ? యుక్రెయిన్, గాజా-ఇజ్రాయెల్ యుద్ధాలు, పర్యావరణ సంక్షోభం కారణంగా ప్రపంచవ్యాప్తంగా సవాళ్లు పెరుగుతున్న వేళ ఈ పరిణామం జరుగుతోంది.ఈ ఏడాది రెండో త్రైమాసికంలో భారత్ బంగారం కొనుగోళ్లలో రెండోస్థానంలో నిలిచినట్టు వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ తెలిపింది.ఈ జాబితాలో 18.68 టన్నుల పసిడిని కొనుగోలు చేసి పోలండ్ సెంట్రల్ బ్యాంక్ అగ్రస్థానంలో నిలవగా, భారత రిజర్వ్ బ్యాంకు జూన్‌తో ముగిసిన రెండో త్రైమాసికంలో 18.67 టన్నులు కొనుగోలు చేసింది. తుర్కియే 14.63 టన్నులు, ఉజ్బెకిస్తాన్ 7.46 టన్నులు, చెక్ రిపబ్లిక్ 5.91 టన్నుల పసిడిని కొన్నాయి.ఈ ఏడాది ద్వితీయ త్రైమాసికం అంటే ఏప్రిల్ జూన్ మధ్యన కజకిస్తాన్ 11.83 బంగారాన్ని విక్రయించింది. సింగపూర్ 7.7టన్నులు, జర్మనీ 780 కేజీల బంగారాన్ని అమ్మాయి.బంగారం నిల్వలు ఏ దేశానికైనా ఓ ముఖ్యమైన ఆస్తిగా పరిగణించడం ఎప్పటి నుంచో కొనసాగుతోంది.సెంట్రల్ బ్యాంకులు 2023లో 1,037 టన్నుల బంగారాన్ని డిపాజిట్ చేశాయని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ తెలిపింది. ఈ మొత్తం 2022లో 1,082 టన్నులు. రిజర్వు ఆస్తులుగా బంగారానికి సెంట్రల్ బ్యాంకులు ఎంత ప్రాముఖ్యమిస్తున్నాయో ఈ గణాంకాలు చెబుతున్నాయి.కేంద్ర బ్యాంకులకు స్థిరాస్తిగా పనిచేస్తుంది. ఇది ఆర్థిక సంక్షోభాల సమయంలో ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించడానికి సహాయపడుతుంది. అమెరికా డాలర్‌కు 'రిజర్వ్ కరెన్సీ' హోదా ఉంది. ప్రపంచవ్యాప్తంగా అనేక బ్యాంకులు డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఇందుకు బంగారం ముఖ్యమైన సాధనంగా మారింది. డాలర్ పతనమవుతున్న తీరుతో సెంట్రల్ బ్యాంకులు తమ పోర్ట్‌ఫోలియోలో బంగారాన్ని చేర్చుకుంటున్నాయి. అమెరికా వడ్డీరేట్లు తగ్గిస్తుందని, దీంతో డాలర్ విలువ తగ్గుతుందని అందరూ భావిస్తున్నారు. ఫలితంగా అందరూ బంగారం వైపు మొగ్గు చూపుతున్నారు" అని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ (కమోడిటీస్, కరెన్సీస్) ప్రొడక్ట్ హెడ్ అంజు గుప్తా చెప్పారు."అమెరికా ఆర్థిక వ్యవస్థ అప్పుల్లో నడుస్తుండటంతో రానున్న రోజుల్లో డాలర్ విలువ బలహీనపడుతుందనే భయం అంతటా ఉంది" అని గుప్తా అన్నారు."భారత్ కూడా తన రిజర్వులను మరింత భద్రం చేసుకోవడానికి ఇలా చేస్తోంది. భారత్ తన విదేశీ నిల్వలను పెంచుకోవాలి. భారత్ డాలర్‌కు బదులుగా బంగారాన్ని కొనుగోలు చేస్తే మరిన్ని నోట్లను ముద్రించవచ్చు. భారత్ బంగారం కొనడానికి ఇది కూడా ఒక కారణం కావచ్చు." అని ఆమె అన్నారు. భారతదేశం మొత్తం బంగారు నిల్వలలో 40% దక్షిణ భారతదేశంలోనే ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ముఖ్యంగా తమిళనాడు ముందంజలో ఉంది. భారతదేశంలో 28 శాతం బంగారం తమిళనాడులో ఉంది. కేరళలో కూడా ప్రజల వద్ద చాలా బంగారం ఉంది.భారతదేశంలో బంగారం కొనడం, అమ్మడం కోసం 3% ఊూ ఉంటుంది. ఒక కుటుంబం తమకు నచ్చినంత బంగారం ఉంచుకోవడానికి వీలు లేదు. వివాహిత మహిళ 500 గ్రాముల బంగారాన్ని ఉంచుకోవచ్చు. అవివాహిత స్త్రీ 250 గ్రాములు, పురుషులు 100 గ్రాముల బంగారాన్ని ఉంచుకోవచ్చని నిబంధనలు చెబుతున్నాయి. మీరు ఈ పరిమితి కంటే ఎక్కువ బంగారం కలిగి ఉంటే, కొనుగోలు లేదా రసీదుకి సంబంధించిన సరైన డాక్యుమెంటేషన్ లేకుంటే, మీరు భారీ పన్నులు, జరిమానాలు కూడా చెల్లించవలసి ఉంటుంది. మార్కెట్‌లో బంగారం ధరలో 60 శాతం పన్ను చెల్లించాలి. 25% రుసుము, 10% జరిమానా, 4% ఊఇఅ చెల్లించాల్సి ఉంటుంది.దీనికితోడు ప్రపంచవ్యాప్తంగా ప్రాంతీయ ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. దీనివల్ల ఏదైనా అలజడి జరిగితే కరెన్సీ విలువ పడిపోయి బంగారం ధర పెరుగుతుంది.

## రహదారి భద్రతా నియమాలను పాటించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జనవరి 02 (తీన్మార్ న్యూస్): ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం 2025 గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1.1.2025 నుండి 31.1.2025 వరకు నెల రోజుల పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మాసోత్సవం నిర్వహణ ప్రధాన ఉద్దేశ్యం ప్రజలకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించి, ప్రమాదాలను తగ్గించడం, ప్రజల ప్రాణాలను కాపాటమని ఆయన స్పష్టం చేశారు. ఈ భద్రాతా వారోత్సవాలల్లో భాగంగా ప్రజలలో రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన పెంచడం, పాఠశాలలు, కళాశాలల్లో చిత్రలేఖన, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రోడ్డు భద్రతా శిక్షణలో భాగంగా వాహన డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రదర్శనలు నిర్వహించడం సురక్షిత రవాణాపై పల్లె నుంచి పట్టణాలకు రవాణా పై ప్రచార యాత్రలు చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో భాగస్వాములుగా మారాలని కలెక్టర్ సూచించారు. ప్రతి వ్యక్తి రోడ్డు భద్రత నియమాలను పాటించడం ద్వారా సమాజానికి మేలు చేసిన వాళ్ళం అవుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, రవాణా శాఖ అధికారి మహమ్మద్ సంధాని, డిఆర్డీఓ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరంలో ప్రజలకు సుఖసంతోషాలు వెల్లివిరియాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జనవరి 02 (తీన్మార్ న్యూస్): నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలకు సుఖసంతోషాలు వెల్లివిరియాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకాంక్షించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, తదితరులు జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు లక్ష్యాలను నిర్దేశించుకుని అభివృద్ధిని వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలతో మమేకమవుతూ సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు బొకేలు, పుష్ప గుచ్చాలకు బదులుగా విద్యార్థులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, పరీక్ష ప్యాడ్స్ ఇవ్వాలన్న జిల్లా కలెక్టర్ సందేశం స్ఫూర్తిని నింపింది. జిల్లా అధికారులు, తదితరులు బొకేలు, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలపడం సహజమని, అయితే వాటికి బదులుగా పేద విద్యార్థులకు ఉపయోగపడేలా నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు ఇవ్వడం అందరినీ ఆలోచింపచేసింది. తనకు అభినందనలు తెలిపేందుకు వచ్చే వివిధ శాఖల అధికారులు, ఇతరులు బొకేలు, పూలదండలు తేవొద్దని, నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు వంటివి అందించి పేద విద్యార్థులకు చేదోడువాదోడుగా నిలవాలని సూచన మేరకు జిల్లా కలెక్టర్ ను కలిసేందుకు వస్తున్న అన్ని వర్గాల వారు నోట్ పుస్త కాలు, పెన్నులు, పెన్సిళ్లు, పరీక్ష ప్యాడ్స్ అందజేశారు. త్వరలోనే విద్యార్థులకు పంపిణీ చేసేందుకు కలెక్టర్ చర్యలు తీసుకుంటామని తెలిపారు. నోట్ పుస్తకాలు అందజేస్తున్న అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ఉద్యోగ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యంత్రాంగానికి ప్రజలు, పాత్రికేయులు సహకరించాలి

### నూతన సంవత్సరంలో జిల్లాను అభివృద్ధి చేస్తాం

### జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్

ములుగు జిల్లా, జనవరి 02 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాలతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, తాము చేస్తున్న కార్యక్రమాలకు ప్రజలు పాత్రికేయులు సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జితో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గతంలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేశారని, జిల్లాలోని పర్యటక రంగాన్ని ప్రపంచవ్యాప్తంగా ఆకట్టుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. క్రింది స్థాయి అధికారుల నుండి జిల్లా స్థాయి అధికారి వరకు మంచి పనులతో పాటు అనుకోకుండా కొన్ని తప్పుడు పనులు చేసే అవకాశం ఉంటుందని ఇలాంటి విషయాలను పాత్రికేయులు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులు కుటుంబాల పోషణతో పాటు ప్రజా సేవ చేయాలని తపనతో ప్రభుత్వ ఉద్యోగ విధులు నిర్వహిస్తారని, తాను సైతం కలెక్టర్ కాక ముందు ప్రైవేట్ కంపెనీలో నెలకు ఆరు లక్షల 50 వేల రూపాయల వేతనంతో పని చేశానని ప్రజలకు సేవ చేయాలనే తపనతో కలెక్టర్ ఉద్యోగంలో చేరానని వివరించారు. జిల్లాలో మూతపడిన బిల్ట్ ఫ్యాక్టరీని తిరిగి తెరిపించడానికి ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకోగా, దానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందని అన్నారు. జిల్లాలో 4 వందల ఎకరాల స్థలంలో పలు పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవడంతో పాటు ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో విద్యను బలోపేతం చేయడానికి సిఎస్ఆర్ నిధులతో గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థిని విద్యార్థులకు నూతన పరిజ్ఞానంతో బోధన అందించడం జరుగుతున్నదని, జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి జిల్లా యంత్రాంగం ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతుందని వివరించారు. జిల్లాలో ప్రజలు ఎలాంటి సమస్యలకు గురైన పాత్రికేయులు తన దృష్టికి తీసుకురావాలని తాను నిత్యం అందుబాటులో ఉంటానని దివాకర టి.ఎస్. తెలిపారు. ఈ పాత్రికేయుల సమావేశంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఎండి. రఫిక్, జూనియర్ అసిస్టెంట్ కే.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ రాష్ట్రస్థాయి క్రీడల్లో సత్తా చాటిన జిల్లా క్రీడాకారులు



### అభినందించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జనవరి 02 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సీఎం కప్ 2024 క్రీడా పోటీలలో భాగంగా రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లా అథ్లెటిక్స్ క్రీడాకారులు సత్తా చాటారు. సీఎం కప్ 2024 లో భాగంగా జవహర్లాల్ నెహ్రూ క్రీడా ప్రాంగణం హన్మకొండలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లా అథ్లెటిక్స్ క్రీడాకారులు 86 పాయింట్లు సాధించి మొదటి స్థానంలో నిలిచారు. మొత్తం అథ్లెటిక్ విభాగంలో స్వర్ణ పథకాలు 12, వెండి పథకాలు 05 మరియు కాంస్య పథకాలు 11 సాధించారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించి, రాష్ట్రస్థాయిలో జిల్లాకు పేరు తెచ్చిన



అథ్లెటిక్ క్రీడాకారులను, క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి ని,అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రటరీ మహిధర్ మరియు మహిళలలో ఆర్చరీ విభాగంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులను అభినందించారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అభినందించారు.

## శ్రీవిద్యకు మెరుగైన వైద్యం అందించాలి



### జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్

ములుగు, జనవరి 02 (తీన్మార్ న్యూస్): జిల్లాలోని వాజేడు మండలం మురుమూరు గ్రామానికి చెందిన రాములు కుమార్తె శ్రీవిద్య అనారోగ్యం కారణంగా జిల్లా ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండగా గురువారం ఉదయం మురుమూరు పార్టీ నాయకుల సమాచారంతో విషయం తెలుసుకొని ఆసుపత్రికి వెళ్లి శ్రీవిద్య ను పరామర్శించి ఆమె యోగా క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ ని కలిసి శ్రీవిద్యకి అందిస్తున్న ట్రీట్మెంట్ గురించి తెలుసుకొని ఇంకా మెరుగైన మంచి చికిత్స అందించాలని, ఆమె త్వరగా కోలుకొనే విధంగా అవసరమైన టెస్టులు, మెడిసిన్, ఇంకా ఇతరత్రా చర్యలు తీసుకోవాలి అని డాక్టర్ కి చెప్పడం జరిగింది.

## పీఏసీ సంఘాల పునర్విభజన అంశం పై వర్క్ షాప్



మహబూబాబాద్ జిల్లా, జనవరి 02 (తీన్మార్ న్యూస్): గురువారం ఐడిఓసి లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా సహకార అధికారి ఎన్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పునర్విభజన అంశం పై వర్క్ షాప్ నిర్వహించారు.. ఈ సమావేశానికి వివిధ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు, వారి పాలక వర్గ సభ్యులు, వివిధ అనుబంధ శాఖల జిల్లా అధికారులు,జిల్లా సహకార శాఖ అధికారులు, డీసీసీబీ బ్రాంచ్ మేనేజర్లు మరియు డీసీసీబీ AGM గారు హాజరై ప్యాక్స్ పునర్విభజన అంశం పై సలహాలు మరియు సూచనలు ఇవ్వడం జరిగినది. ఇట్టి సలహాలు మరియు సూచనలు గౌరవ డైరెక్టర్ ఫర్ కో-ఆపరేషన్ మరియు రిజిస్ట్రార్ ఫర్ కో ఆపరేటివ్ సొసైటీస్ హైదరాబాద్ వారికి నివేదించడం జరుగుతుందని జిల్లా సహకార అధికారి మహబూబాబాద్ తెలియ చేశారు.

## మామిడి ఎగుమతుల్లో పోటీ పడాలి



### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

వరంగల్ జిల్లా, జనవరి 02 (తీన్మార్ న్యూస్): మామిడి సాగులో ఆధునిక పద్ధతులు పాటించి అధిక ఉత్పత్తులు సాధించి ఎగుమతుల్లో పోటీ పడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. గురువారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వర్ధన్నపేట మండలం దమ్మన్నపేటలో శుక్రవారం జరిగే మామిడి రైతుల అవగాహన కార్యక్రమంపై పండ్ల మార్చంటన్, మార్కెటింగ్ అధికారులు, ఉద్యాన శాఖ అధికారులతో జరిగిన సన్నాహక సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిలాలోని ముఖ్యంగా వర్ధన్నపేట, రాయపర్తి, పర్వతగిరి మండలాల్లో మామిడి పంట పండించే రైతులు ఉన్నందున నాణ్యమైన సాగు పొందేలా వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యానవనాల అధికారుల ద్వారా రైతుల్లో చైతన్యం కల్పించాలన్నారు. మామిడిలో నాణ్యత ప్రమాణాలు పెంపొందించడం మరియు ఎగుమతికి ఉండే విధంగా పాటించవలసిన యాజమాన్య పద్ధతుల పై సదస్సులో శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన కల్పించనున్న దృష్ట్యా మామిడి రైతులు అధిక సంఖ్యలో పాల్గొనెలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, ఏ ఎం సి కార్యదర్శి నిర్మల, హార్టికల్చర్ అధికారి రాకేష్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ఫ్రూట్ మార్చంట్ అధ్యక్షులు వెల్ది సాంబయ్య, ట్రడర్స్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సమగ్రాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తోడ్పాటునందించాలి

- పుష్పగుచ్ఛాలు వద్దు.. దుప్పట్లు, నోటు పుస్తకాలు బెటర్
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్
- జిల్లా పాలనాధికారికి నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ





జనగామ జిల్లా, జనవరి 02 (తీన్మార్ న్యూస్): నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ జిల్లా సమగ్రాభివృద్ధిలో తోడ్పాటునందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకాంక్షించారు. గురువారం, కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, తహసీల్దార్ లు, వివిధ సంఘాల బాధ్యులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, తదితరులందరూ కలిసి జిల్లా కలెక్టర్లి కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరి జీవితాల్లో సుఖ సంతోషాలు కలగాలని, ఆయురారోగ్యాలతో చేపట్టే ప్రతి పనిలో విజయవంతం కావాలని కోరుకుంటున్నానని వెల్లడించారు. ఈ ఏడాది మరింత మెరుగైన అభివృద్ధికి కృషి చేస్తామని, జిల్లా అభివృద్ధికి అందరూ సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**విద్యార్థులకు దుప్పట్లు, నోటు బుక్కులు, పెన్నుల అందజేత**

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. తన వద్దకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన వారి నుంచి పుష్పగుచ్ఛాలు, స్వీట్ లకు బదులుగా దుప్పట్లు, నోటు పుస్తకాలు, పెన్నులు, జామెట్రీ బాక్సులను స్వీకరించారు. ముందుగానే కలెక్టర్ పిలుపునివ్వడంతో విశేష స్పందన లభించింది. ఈ మేరకు క్యాంపు కార్యాలయానికి వచ్చిన వారంతా ఆయా వస్తువులతో పెద ఎత్తున వెల్లువలా తరలి వచ్చారు. వారందరి నుంచి స్వీకరించిన ఆ వస్తువులను సంక్షేమ పాఠశాలలు, వసతి గృహాల విద్యార్థులకు పంపిణి చేయవలసిందిగా సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నూతన సంవత్సరం సందర్భంగా విద్యార్థులకు అండగా నిలబడిన వారందరికీ జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవో వెంకన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమాన్ నాయక్, బీసీ సంక్షేమ అధికారి రవీందర్, జీసీడీఓ గౌసియా బేగం, తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికులకు కూలి రేట్లు పెంచి ఇవ్వాలి



తంగళ్ళపల్లి: సివిల్ సప్లై హమాలీ కార్మికుల కు కూలీరెట్లు పెంచివ్వాలని సివిల్ సప్లై హమాలీ కార్మికులు అన్నారు. తంగళ్ళపల్లి మండలంలోని కాలనీ సివిల్ సప్లై గోదాముల వద్ద సివిల్ సప్లై హమాలీ కార్మికులు నిరవధిక సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలీ కార్మికులకు కూలి రేట్లు పెంచి వాళ్ళని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు నిరవధిక సమ్మె ఇలానే కొనసాగుతుందని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ సమ్మెలో అధ్యక్షులు పుప్పాల రాజేష్,ఉపాధ్యక్షులు మల్లేశం, కార్యదర్శి శివలింగ, దేవయ్య, నక్క రాములు, రాజయ్య, రాజిరెడ్డి, నూనె వెంకటేశం, రాగుల భద్రయ్య, పుప్పాల జక్కయ్య , జంగపల్లి వెంకటేశం, మహేష్, దుర్గయ్య పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ సౌకర్యం, ప్రమాద బీమా కల్పించాలి..

**– సీఐటీయూ మండల అధ్యక్షులు చిట్టినేని శ్రీను**



తాడ్వాయి : భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ సౌకర్యం ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని సీఐటీయూ మండల అధ్యక్షులు డిమాండ్ చేశారు. గురువారం కాటాపూర్ ఏరియా భవన నిర్మాణ కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశం ఎర్రోజు సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ మండల అధ్యక్షులు చిట్టినేని శ్రీను మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికులు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారు, కాని వారికి ఎటువంటి సౌకర్యాలు లేవని ఆయన మండిపడ్డారు. భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం, ఉద్యోగ భద్రత అయినటువంటి, ప్రాణభద్రత పరికరాలు, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని,ఆరోగ్య సంక్షేమ పథకాలు, కార్మికుల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వ పథకాలు అందుబాటులో ఉండాలని అన్నారు. భవన నిర్మాణ కార్మికులు ప్రమాదాల బారిన పడిన వారికి ప్రభుత్వం వైద్య సేవలు అదేవిధంగా ఈఎస్ఐ పిఎఫ్ అంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. అంతేకాకుండా వారి పిల్లల విద్య కోసం సంక్షేమ పథకాలు అందుబాటులో ఉండాలని, పెన్షన్, రిటైర్మెంట్ ప్రయోజనాలైన, భవిష్యత్తు భద్రత కోసం పెన్షన్ వ్యవస్థ ఉండాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాటాపూర్ గ్రామంలో భవన నిర్మాణ కార్మికులకు కమ్యూనిటీ హాలు కట్టించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం కాటాపూర్ ఏరియా కార్యదర్శి కాట నర్సింగరావు, ఉపాధ్యక్షులు కనుమల శ్రీను, మబ్బు నరేష్, ఎట్టి నరేష్, నామాని శంకర్, పర్వతాల కృష్ణ, సురబాక నరేష్, బద్దుల యాకయ్య, నామని సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్, రెజ్లింగ్ పోటీలు

**పరిశీలించిన సీఎంఓ ఓఎస్డీ**

**రెజ్లింగ్ లో హనుమకొండకు ఏడు పతకాలు**





హనుమకొండ జిల్లా, జనవరి 02 (తీన్మార్ న్యూస్): రాష్ట్రస్థాయి సీఎంకప్ అథ్లెటిక్స్ రెజ్లింగ్ పోటీలు గురువారం ముగిసాయి. స్థానిక జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో గత మూడు రోజులుగా జరిగిన పోటీల్లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి దాదాపు 2వేల మంది ఈ పోటీలో పాల్గొన్నారు. గురువారం ఈ పోటీలను ముఖ్యమంత్రి కార్యాలయ ఓఎస్డీ రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఈ పోటీలను ప్రారంభించారు. అథ్లెటిక్స్ రెజ్లింగ్ పోటీలను వీక్షించారు. గత కొన్ని రోజులుగా హనుమకొండలు జరుగుతున్న సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీల నిర్వహణ గురించి జిల్లా క్రీడలు యువజన శాఖ అధికారి గుగులోతు అశోక్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. పోటీలో పాల్గొన్న క్రీడాకారులను సీఎం కప్ పోటీల సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. క్రీడాకారులకు సమకూర్చిన భోజనాన్ని ఆయన ప్రత్యేకంగా పరిశీలించడం కాకుండా భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. క్రీడాకారులకు అందించిన వసతి సౌకర్యాలపై కోచ్ లు మేనేజర్లను అడిగారు. వీరితో పాటు డీసీపీ దేవేందర్ రెడ్డి, ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్, డివైఎస్ఓ గుగులోతు అశోక్ కుమార్, తెలంగాణ అథ్లెటిక్స్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శులు కె.సారంగపాణి, మహ్మద్ కరీం, ఎన్ఐటి ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ డా.రవికుమార్ లు పాల్గొన్నారు.

**హనుమకొండ రెజ్లర్ల హవా...**

రాష్ట్రస్థాయి సీఎం కప్ రెజ్లింగ్ లో హనుమకొండ జిల్లా రెజ్లర్ల హవా కొనసాగింది. రెజ్లర్లు అద్వితీయ ప్రతిభ కనబరిచి 4 స్వర్ణ , ఒక రజతం, రెండు కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. సబ్ జూనియర్ 60 కేజీలో వి. గణేష్ స్వర్ణం, 53కేజీలో బి.అంజలి, 48 కేజీల విభాగంలో ఎస్.అర్జున్ సాగర్ కాంస్య పతకం కైవసం చేసుకున్నాడు. జూనియర్ బాలికల 50 కేజీల విభాగంలో బి. ప్రణవి, 59 కేజీలో జె.చిన్ని , 61కేజీలో కొర్ర అఖిల్ స్వర్ణ పతకం సాధించగా, 57కేజీలో ఎ.రాహుల్ రజత పతకం కైవసం చేసుకున్నారు. పతకాలు సాధించిన క్రీడాకారులను హనుమకొండ జిల్లా క్రీడల యువజన అధికారి గుగులోతు అశోక్ కుమార్, తెలంగాణ అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ కరీం, వరంగల్, హనుమకొండ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శులు వై.సుధాకర్, షేక్ రియాజ్, కోచ్ లు కందికొండ రాజు, ఎం.జైపాల్ లు అభినందించారు.

# బీడీ కార్మికులకు పెన్షన్ లు మంజూరు చేయాలి..



జన్నారం: బీడీ కార్మికులకు పెన్షన్లను మంజూరు చేయాలని, బి డి అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ మండల నాయకులు దాసర్ల రాజన్న అన్నారు. గురువారం మండలం లొని ఇంధన్ పల్లి గ్రామ, బీడీ అండ్ సిగర్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) గ్రామ కమిటీ సమావేశం బియ్యాల భాగ్యలక్ష్మి అధ్యక్షతన నిర్వహించగా ఆ సమావేశానికి రాజన్న ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బీడీలు చుట్టే ప్రతి కార్మికురాలికి పెన్షన్లు మంజూరు చేయాలని, పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, అట్లనే అర్హులైన బీడీ కార్మికులకు అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని, ప్రభుత్వాధికారులకు డిమాండ్ చేశారు. బీడీ కార్మికుల పట్ల నిర్లక్ష్యం చేసి వారి సమస్యలు పరిష్కారం చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో బీడీ అండ్ శిగర్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ ) గ్రామ కమిటీ నాయకులు జంగిలి వనిత, నల్లపు మహేశ్వరి, కొట్టు లక్ష్మి, పెంకర్ల సత్తవ్వ తదితరు బీడీ కార్మికులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లై గోదాం హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి..

**– నిరవధిక సమ్మె లో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డిమాండ్**



అచ్చంపేట: సివిల్ సప్లై గోధుమలలో పనిచేస్తున్న అమాలి కార్మికుల సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సివిల్ సప్లై కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్నారు. ఈ సమ్మెకు మద్దతుగా గురువారం ఎస్ఎఫ్ఐ , మహిళా సంఘం రైతు సంఘం లు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మల్లేష్ మాట్లాడారు సివిల్ సప్లై హమాలీ కార్మికుల 2023 డిసెంబర్ తో ముగించింది. కొత్త ఒప్పందం 2024 జనవరి నుంచి కొత్త జీవో అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది నేటికీ పరిష్కారం కాలేదు గత మూడు నెలల క్రితం అమలు చేస్తామని సివిల్ సప్లై కమిషనర్ హామీ ఇచ్చారు. నేటికీ అమలు చేయలేదు దానిని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని స్టాక్ పాయింట్ల దగ్గర కార్మికులు టెంట్లు వేసుకొని నిరసన వ్యక్తం చేసినారు హమాలీ కార్మికుల డిమాండ్లు క్వింటాలు బస్తకు లోడింగ్ అన్లోడింగ్ 26 నుండి 29 రూపాయల వరకు పెంచుతామని, బోనస్ రూ 6500 నుండి రూ 7500 ఇస్తామని, స్టాక్ పాయింట్ దగ్గర ఎవరైనా మహిళా పని చేస్తే వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తామని ప్రతి సంవత్సరం యూనిఫామ్ కు 1300 రూపాయల నుండి 1600 వరకు కుట్టుకూలీ ఇస్తామని ప్రభుత్వము అధికారులు హామీ ఇచ్చినారు ఇంతవరకు అట్టి హామీలు లేకపోవడంతో హమాలీ కార్మికులు పనులు బందు చేసి నిరవధిక సమ్మెకు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో సమ్మెను కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై కార్మికులు జంగయ్య, చంద్రయ్య, బక్కయ్య, తిరుపతయ్య, రాము, మహిళా కార్మికురాలు ప్రజాసంఘాల నాయకులు ,ఎల్ దేశ నాయక్, ఏ నిర్మల ,ఎండి సయ్యద్ ,బి రాములు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగుల పోరాటానికి సంపూర్ణ మద్దతు

**రిటైర్డ్ ఇంటర్మీడియెట్ ఆర్జేడీ ఎల్.సుహాసిని**



జగిత్యాల:సమగ శిక్షా ఉద్యోగులు చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నానని, వారి సర్వీసులు క్రమ బద్ధీకరించబడి, వారికి న్యాయం జరిగే వరకు వారి వెంట ఉంటానని రిటైర్డ్ ఇంటర్మీడియెట్ ఆర్జేడీ ఎల్.సుహాసిని స్పష్టం చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో 23 రోజులుగా సమగ్ర శిక్షా ఉద్యోగులు నిర్వహిస్తున్న దీక్షా శిబిరాన్ని బుధవారం రిటైర్డ్ ఆర్జేడీ సుహాసిని సందర్శించారు.వారికి సంఘీభావం తెలిపా రు. ఈ సందర్భంగా సుహాసిని మాట్లాడుతూ, సమగ్ర శిక్షా ఉద్యోగులు 23 రోజులు చేస్తున్న పోరాటం సత్యాగ్రహం లాంటిదన్నారు. 18 ఏండ్ల నుండి సమగ్ర శిక్షా విభాగంలో దాదాపు ఇరవై వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారన్నారు.వారికి న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా రావాల్సిన హక్కులు, ప్రయోజనాలు రాకపోవడం బాధకరమన్నారు. నిరుపేద విద్యార్థులు చదివే ప్రభుత్వ పాఠశాలలు,కస్తూర్బా పాఠశాలల్లో సమగ్ర శిక్షా ఉద్యోగులు అంకితభావంతో పనిచేస్తున్నారన్నారు. చాలీచా లనీ వేతనంతో, అనేక వ్యయ ప్రయాసలు ఓర్చుకుంటూ, ఉద్యోగులు, ఉపాధ్యాయులు పనిచేస్తున్నారన్నారు. ప్రసూతి సెలవుల వంటి కనీస సౌకర్యాలు లేకుండా మహిళా ఉపాధ్యాయులను పని చేయించుకోవడం అత్యంత బాధకరం అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోను, తదుపరి తెలంగాణ రాష్ట్రంలోను సమగ్ర శిక్షా ఉద్యోగులకు సరైన న్యాయం జరగలేదన్నారు. 18 ఏండ్ల పాటు ప్రభుత్వం సేవలు తీసుకొని సమగ్ర శిక్షా ఉద్యోగుల సేవలను గాలికి వదిలిపెట్టడం సరికాదన్నారు. సమగ్ర శిక్షా ఉద్యోగులు గొంతెమ్మ కోరికలు కోరడం లేదని, వారు చెబుతున్న డిమాండ్లలో న్యాయం ఉందన్నారు. బేషరతుగా వారందరి సర్వీసులను క్రమబద్ధీ కరించాల్సిందేనన్నారు.సర్వీసులు రెగ్యులరైజ్ చేసే వరకు పేస్కేల్ అమలు చేయాలని,జీవిత భీమా 20లక్షలు, ఆరోగ్య భీమా 10 లక్షలు ఇవ్వమని కోరుతున్నారని, ఇవి అతి సాధారణ డిమాండ్లన్నారు. రైతు లకు ఐదులక్షల బీమా ఇస్తున్న ప్రభుత్వం, టీచర్లకు, విద్యారంగ నిపుణు లకు ఇరవై లక్షల బీమాను చెల్లించలేదా అని ఆమె ప్రశ్నించారు. ప్రైవేట్ కంపెనీల్లో పనిచేసే ఉద్యోగులకు ఏడాదికి పది లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం కల్పిస్తున్నారని, ప్రభుత్వ అధీనంలో పనిచేసే పాఠశా లల్లో పనిచేసే వారికి ఆమాత్రం బీమా సౌకర్యం కల్పింపజే యలేరా అని ఆమె ప్రశ్నించారు.రానున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని,సమగ్ర శిక్షా ఉద్యోగులు మద్దతును ఇవ్వాలని, వారి సమస్యల పరిష్కారం అయ్యే వరకు అసెంబ్లీ వేదికగా పోరాటం జరుపుతానన్నారు. కాగా..23వ రోజు సమగ్ర శిక్ష.. ఉద్యోగులు...కారం మెతుకులు తిని తమ నిరసన తెలిపారు..ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగులు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# గేటెడ్ కమ్యూనిటీలకు గైడ్‌లైన్స్ ఇవ్వండి

**– పోలీసులకు హైకోర్టు ఆదేశం**



హైదరాబాద్ : ఖరీదైన విలాల్లో నివాసం ఉండే వాళ్లకు చట్టపరమైన హక్కులు దెబ్బతినకుండా అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించింది. అనేక మంది ఖరీదైన విల్లాల్లో నివాసం ఉంటున్నందున అవన్నీ పెద్ద సంఖ్యలో ఉన్నందున అక్కడ చట్టపరంగా కార్యకలాపాలు కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. విల్లాల్లో ఏవిధమైన చర్యలు తీసుకోవాలో ప్రత్యేకంగా చట్ట నిబంధనలు లేవని, అవన్నీ తెలంగాణ అపార్ట్‌మెంట్ యాక్ట్ కిందనే నిర్వహణలో ఉన్నాయని చెప్పింది. హైదరాబాద్ పోలీస్ యాక్ట్ కింద చర్యలు తీసుకునేందుకు పోలీసులకు అధికారం ఉన్నందున ఆ మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. విల్లాల అసోసియేషన్లకు పోలీసులు గైడ్‌లైన్స్ జారీ చేయాలని,. గేటెడ్ కమ్యూనిటీల్లో జరిగే అసాంఘిక, చట్టవిరుద్ధమైన కార్యకలాపాల నియంత్రణకు చర్యలు చేపట్టే అధికారం పోలీసులకు ఉందని చెప్పింది. అపార్ట్‌మెంట్స్, విల్లాల్లో ఏం చేయాలో, ఏం చేయకూడదో కూడా పోలీసులు గైడ్‌లైన్స్ జారీ చేసి ఆయా అసోసియేషన్లకు తెలియజేయా లంది. విల్లాల్లో కూడా సీనియర్‌సిటిజెన్స్, రిటైర్డు ఎంప్లాయిస్, మహిళలతో సబ్ కమిటీలు వేయాలని, విల్లాల్లో కూడా సబ్ కమిటీలు వేయాలని, ఫిర్యాదులను ఆ సబ్ కమిటీ పర్యవేక్షణ చేయాలని, ఒక యాప్ ఏర్పాటు చేసి దాంట్లో ఫిర్యాదు చేసే వాళ్ల సమాచారాన్ని గోప్యంగా ఉండేలా చూడాలని, ఫిర్యాదుల్లో క్రిమినల్ వ్యవహారాల అంశాలు ఉంటే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది హైదరాబాద్ కేపీహెచ్‌బీలోని ఇందూ ఫార్చ్యూన్ ఫీల్డ్ విల్లాల కమ్యూనిటీలో అక్రమ కార్యకలాపాలపై అందులో ఉండే సీహెచ్ హరిగోవిందరెడ్డి వేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి పైవిధంగా తీర్పు చెప్పారు.

# విద్యుత్ ఐక్య ఉద్యమాల ఝరి..యునైటెడ్ ఎలక్ట్రిసిటీ

**- ఈనెల 4,5 తేదీల్లో టీజీఎస్‌యూఈఈయూ రాష్ట్ర మహాసభలు**
**- ముస్తాబైన సిద్దిపేట**
**- ఎన్నో విజయాలు.. మరెన్నో అనుభవాలు**




హైదరాబాద్: కరెంటు లేని జీవితాన్ని ఎవరైనా ఊహించగలరా? బతుకు బండి ముందుకు సాగాలంటే పంచభూతాల సృష్టిలోని కరెంటే జీవనాధారం. వ్యక్తిగత అభివృద్ధి, సమాజ పురోభివృద్ధి, ప్రభుత్వాల తలసరి ఆదాయ లెక్కలు కూడా కరెంటు వినియోగం మీదే ఆధారపడి ఉన్నాయంటే ఆ రంగం ప్రాధాన్యత ఎలాంటిదో అర్థమవుతుంది. మరి అలాంటి కీలక రంగంలో పనిచేస్తూ, సమాజాభివృద్ధికోసం తపనపడే విద్యుత్ ఉద్యోగుల బతుకులు ఎలా ఉండాలి? కరెంటును ముట్టుకుంటే షాక్ కొడుతుందని అందరికీ తెలుసు. కరెంటు జోలికొచ్చిన ప్రభుత్వాలే మట్టికొట్టుకుపోయిన చరిత్ర తెలుగు రాష్ట్రాల్లో ఉంది. మరి అలాంటి విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం మొదలు, మన ఇండ్ల వరకు దాన్ని సరఫరా చేయడంలో విద్యుత్ ఉద్యోగుల త్యాగం, శ్రమ, కృషి, నిబద్ధత, నిజాయితీకి వెలకట్టలేం. కానీ పాలకులు మాత్రం వారి డొక్కలు ఎండబెట్టి, విభజించి, పాలించే ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ప్రపంచంలో ఎక్కడైనా ఒకే సంస్థలో ఒకే తరహా పనిచేస్తూ, కార్మికులను విభజించి రెండు రకాల చట్టాలను అమలు చేయడం చూసారా? అది కేవలం తెలంగాణ విద్యుత్ సంస్థల్లోనే కనిపిస్తుంది. ఇక్కడ సమాన పనికి సమాన వేతనం అనే సుప్రీంకోర్టు తీర్పు అమల్లో లేదు. పర్మినెంటు ఉద్యోగులు, ఆర్టిజన్లు, పీస్‌రేట్ వర్కర్లు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, ప్రయివేటు మీటర్ రీడర్లు, అన్‌మ్యాన్డ్ అంటూ రకరకాల పేర్లు చెప్పి, వారందరి శ్రమను దోచేస్తూ, విద్యుత్ సంస్థల అవసరాలు తీర్చుకుంటున్నారు. గత పాలకుల అసంబద్ధ నిర్ణయాలతో, ప్రశ్నించే గొంతుల్ని నొక్కేస్తూ ఆకాంక్షల చట్టానికి విరుద్ధంగా ఏర్పడిందే 'ఆర్టిజన్స్' వ్యవస్థ. చేస్తున్న పనికి, వస్తున్న వేతనానికి సంబంధం లేదు. ప్రభుత్వాలు ఏటా విద్యుత్ డిమాండ్ పెరుగుతున్న దంటూ లెక్కలు కట్టి, తలసరి ఆదాయాన్ని నిర్ణయించి, సంపన్న రాష్ట్రం అంటూ ఆర్థిక సంస్థల నుంచి ఘనంగా అప్పులు తెచ్చుకుంటున్నాయి. డిమాండ్ పెరిగిందీ అంటే కార్మికుల శ్రమ కూడా పెరుగుతున్నట్టే కదా! పెరిగిన పనికి తగినట్టు కార్మికుల సంఖ్య లేదు. ఉన్నవారిపైనే అదనపు శ్రమభారం పడుతోంది. పై అధికారుల టార్గెట్లు, వేధింపులు సర్వసాధారణంగా మారాయి. ఎక్కడో ఎవరో కరెంటు లేదని ఆన్‌లైన్‌లో సీఎమ్‌డీ కార్యాలయానికి ఫిర్యాదు చేస్తే, క్షేత్రస్థాయిలో మీరేం చేస్తున్నారంటూ ఉద్యోగులు, కార్మికులకు అక్కడి నుంచి అక్షింతలు షరామామూలే! మహాలక్ష్మి స్కీం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను ప్రభుత్వం ప్రకటించాక, సహజంగానే కరెంటు బిల్లులు కట్టేవారి సంఖ్య తగ్గిపోయింది. కానీ ఆ బిల్లులపై వచ్చే కమిషన్‌తో కొన్ని వందల కుటుంబాలు 20-25 ఏండ్లుగా బతుకుతున్నాయి. ఇప్పుడు వారి జీవనాధారం పోయింది. ఇన్నాళ్ళూ వారి సేవల్ని వాడుకున్న విద్యుత్ సంస్థల యాజమాన్యాలు, ప్రభుత్వం తమకేం పట్టనట్టే వ్యవహరిస్తున్నాయి. స్టోర్స్‌లో పనిచేస్తున్న హమాలీలు, పీస్ రేట్ వర్కర్లు, అడ్మినిస్ట్రేషన్ లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుఎవర్ని కదిలించినా కడుపు తరుక్కుపోయే ఉద్యోగ భద్రత లేని ఆర్థిక అసమానతల ఘోషే వినిపిస్తుంది. అలాగని పర్మినెంట్ ఉద్యోగులకు సమస్యలు లేవనుకుంటే పొరపాటు. విద్యుత్ సంస్థల్లో డిమాండ్‌తో పాటు వినియోగదారుల సంఖ్యా పెరుగుతున్నది. ఈ విషయాన్ని స్వయంగాప్రభుత్వమే ప్రకటించింది. కానీ దానికి తగినట్టు పోస్టుల భర్తీ లేదు.ఇన్ని కష్టనష్టాలతో కార్మికులు,ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (టీజీఎస్‌యూ ఈఈయూ) నిరంతరం పోరాటాలు చేస్తూనే ఉంది.

# రహదారి భద్రత సమాజంలో అందరి బాధ్యత

**రహదారి భద్రత నిబంధనలు పాటించండి ఆనందంగా జీవించండి.**



సూర్యాపేట జిల్లా: :కోదాడ మోటార్ వెహికల్ ట్రాన్స్ పోర్ట్ కార్యాలయం ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు ప్రారంభం. రహదారి భద్రత సమాజంలో అందరి బాధ్యత అని టిపిసిసి చైర్మన్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, మునిసిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ లు అన్నారు. కోదాడ పట్టణంలో కోదాడ మోటార్ వెహికల్ ట్రాన్స్ పోర్ట్ కార్యాలయం ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల ప్రారంభం సందర్భంగా పట్టణంలోని బిఎస్ఎన్ఎల్, బస్టాండ్ అడ్డాల టాక్సీ డ్రైవర్లకు ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ప్రమాదాలకు అజాగ్రత్త ఒక్కటే ప్రధాన కారణమని జాగ్రత్తగా ఉంటే ప్రమాదాలు జరగవు అన్నారు ప్రభుత్వం నిర్ణయించిన రోడ్డు భద్రత నిబంధనలను డ్రైవర్లు పాటించాలని సూచించారు. వాహనాల డ్రైవింగ్లో నిర్లక్ష్యం వహిస్తే తమ ప్రాణం తో పాటు ఇతరుల ప్రాణాలు కూడా పోతాయని హెచ్చరించారు. మద్యపానం సేవించి వాహనాలు నడపడం అతివేగం అజాగ్రత్త, ఓవర్ లోడ్ వంటివి ప్రమాదాలకు కారణం అవుతున్నాయన్నారు. కోదాడ మోటార్ ట్రాన్స్పోర్ట్ వెహికల్ ఇన్స్పెక్టర్ షేక్ జిలాని మాట్లాడుతూ ప్రతి వాహన డ్రైవర్ రోడ్డు భద్రత నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు, నిబంధనలను అతిక్రమించడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. జిల్లా రవాణా శాఖ ప్రమాదాల నివారణకు అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. జనవరి ఒకటి నుంచి జనవరి 31 వరకు జాతీయ రోడ్డు భద్రత మాసోస్స వాలను నిర్వహించి రోడ్డు భద్రత నిబంధనలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తామన్నారు. నిబంధనలను అతిక్రమించి వాహనాలు నడిపే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. జాతీయ రహదారిపై కోదాడ పరిధిలో ఎక్కడెక్కడ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందో ఆయన డ్రైవర్లకు వివరించారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటించి ఆనందంగా జీవించాలని సూచించారు పై అధికారుల ఆదేశాల మేరకు వాహనదారులకు ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తామన్నారు భద్రత మహోత్సవాల్లో అందరూ భాగస్వాములు కావాలన్నారు. కోదాడ ఎంవిఐ జిలాని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కేఎల్ఎన్ ప్రసాద్ ,లారీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రామినేని శ్రీనివాసరావు, బిఎస్ఎన్ఎల్ టాక్సీ అడ్డ అధ్యక్షులు గరిడేపల్లి రమేష్ ,కార్యదర్శి చేపల శీను, వైస్ చైర్మన్ వాసు, బస్టాండ్ టాక్సీ అడ్డ అధ్యక్షులు పల్లపు వెంకన్న, ఉసిరికాయల సుబ్బయ్య, కార్యదర్శి ఇరుగు నిరంజన్ ,ఆయా టాక్సీ అడ్డాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చెవిలో పూలతో 'సమగ్ర శిక్ష' ఉద్యోగుల నిరసన



మహబూబాబాద్: తమ సమస్యల పరిష్కారానికి 23 రోజులుగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు.. వారి పిల్లలతో కలిసి దీక్షలు చేపట్టారు. నూతన సంవత్సరం సెలవుదినం కావడంతో సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ పిల్లలను దీక్షా శిబిరానికి తీసుకువచ్చి చెవిలో పూలతో నిరసన చేపట్టారు. మా హక్కులను సాధించుకునే వరకూ దీక్షలు విరమించేది లేదంటూ మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న దీక్షలో సమగ్ర శిక్ష మహిళా ఉద్యోగులు అధికసంఖ్యలో పాల్గొని తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం రెండుసార్లు చర్చలు జరిపినప్పటికీ అవి విఫలం కావడం వల్ల సమ్మెను కొనసాగిస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించి ఉద్యోగ భద్రత కల్పించాలని, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మానుకోట జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మహంకాళి వీరన్న, రాష్ట్ర నాయకులు ఖాదర్ భాస్కర్, 16 కేజీబీవీల ప్రత్యేక అధికారి సరస్వతి, మున్నీ నీలిమ, సమగ్ర శిక్ష ఉద్యోగులు ప్రభాకర్, రవి, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా

**అధికారులు సిబ్బంది ముందుకు సాగలి చందుర్తి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

రాజన్న సిరిసిల్ల: చందుర్తి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసుల నమోదు శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకొని, స్టేషన్ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నా జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి బాధితులకు చట్టపరమైన న్యాయం చేసే విధంగా విధి నిర్వహణ ఉండాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలని,విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని , సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలి అని సూచించారు. బ్లూ కోల్ట్ పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా అధికారులు, విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతు ప్రజలకు చట్టాల మీద, డయల్100,షీ టీమ్స్, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలు తదితర అంశాల మీద అవగాహన కల్పించాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు.

# ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జనాభా నిష్పత్తి ప్రకారం జరగాలి ..

**-.ఏకసభ్య కమిషన్ చైర్మన్ డా. షమిమ్ అక్తర్ కి వినతి పత్రాన్ని అందజేసిన ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ**



కంఠేశ్వర్ : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జనాభా నిష్పత్తి ప్రకారం జరగాలని కోరుతూ ఏకసభ్య కమిషన్ చైర్మన్ డాక్టర్ షమీం అక్బర్ కి కలెక్టరేట్లో నిజామాబాద్ జిల్లా ఎంఆర్పిఎస్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. వర్గీకరణను అత్యంత తొందరగా 2011 జనాభా లెక్కల ప్రకారమే ఎవరి జనాభా ఎంతో వారి వాటాగా వర్గీకరించాలని ఎమ్మార్పీఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ కలిసి విజ్ఞప్తి చేయడం జరిగింది. గత 75 ఏళ్ల నుంచి మాదిగలకు చదువుతున్న అన్యాయం గురించి కమిషన్కు వివరించడం జరిగింది. ఉమ్మడి రిజర్వేషన్ల ద్వారా మాదిగ మాదిగ ఉపకులాలకు అలాగే మాల ఉపకులాలకు కూడా అన్యాయం జరుగుతుందని చెప్పేసి సమాజ మొత్తం ఉంటుంది అలాగే ప్రభుత్వాలు వేసిన కమిషన్లు కూడా బలహీన చేయాలని చెప్పేసి ప్రభుత్వం విన్నవించడం జరిగింది. 1994లో ఎంఆర్పిఎస్ ఏర్పడినప్పటి నుండి మాదిగ హక్కుల కోసం, మాదిగ ఉపకులాల హక్కుల కోసం నిరంతరం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగలు 30 ఏళ్లుగా పోరాటం చేస్తున్నారు. ఇందులో 2000 - 2004 మధ్యలో ఏబిసిడి వర్గీకరణ రావడం ద్వారా మాదిగలకు మాదిగ ఉపకులాలకు ఎన్నో అవకాశాలు విద్యా ఉద్యోగ రంగాల్లో రావడం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎం ఎస్ పి నాయకులు,ఎంఎస్ఎఫ్ నాయకులు,ఎంఎంఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బోధన్ విద్యుత్ ఉద్యోగుల మెగా రక్తదాన శిబిరం ..



బోధన్ టౌన్ : బోధన్ డివిజన్లోని విద్యుత్ ఉద్యోగుల మెగా రక్తదాన శిబిరాన్ని అడిషనల్ డిస్టిక్ట్ సెషన్ జడ్జ్ రవికుమార్ ప్రారంభించారు. రక్తదాన శిబిరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా ఎస్ ఈ ఈ ఆపరేషన్ ఆర్ రవీందర్ నిజామాబాద్ .ఈ సందర్భంగా అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి రవికుమార్ మాట్లాడుతూ ఇలాంటి మహత్తర కార్యక్రమామైన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని రక్తదానం అంటే మరొకరికి ప్రాణదానం ఇలాంటి కార్యక్రమాన్ని విద్యుత్ ఉద్యోగులు ఏర్పాటు చేసినందుకు అభినందించారు. ప్రతి మూడు నాలుగు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని నూతన సంవత్సరం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం. అందరికీ ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గౌరవ తిధులు ఆర్ రవీందర్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ తలసీమియా బాధితులకు అందిస్తున్న సేవలు అభినందించారు. ఈ రక్తదాన శిబిరాన్ని విద్యుత్ ఉద్యోగులు తలసీమియా బాధితుల కోసం ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే ఏ ఒక్కరు కూడా రక్తం లేకుండా బాధపడకూడదు, అని మంచి ఉద్దేశంతోనే ఈ రక్తదాన శిబిరాలు విద్యుత్ ఉద్యోగు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా 34వసారి రక్తదానం చేస్తున్న ఏఈ నాయిని కృష్ణ ను అభినందించారు. డి ఈ ఎండి ముక్తార్ , ఏ ఈ నాయిని కృష్ణ , ఏ ఏ ఓ శివాజీ గణేష్ ముందుగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ బుస్సా ఆంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏడిఈ తోట రాజశేఖర్, బోధన్ డివిజన్ చైర్మన్ బసవేశ్వర రావు , ఏడీ ఈ లు నగేష్ కుమార్ ,ప్రభాకర్, విద్యుత్ ఉద్యోగుల నాయకులు హైమద్ పాషా, పెంటయ్య చారి, నాయని కృష్ణ, కళ్యాణ్ ,సాయిబాబా, రమాదేవి, రెడ్ క్రాస్ ప్రతినిధులు కరిపే రవీందర్ ,వై శ్రీనివాసరావు, సూర్యనారాయణ, ఏ ఇ లు, సబ్ జూనియర్లు, ఫోర్ మెన్లు, లైన్మెన్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈరోజు రక్తదాన శిబిరంలో 65 మంది రక్తదానం చేశారని పేర్కొన్నారు.

# కాలంతో కలిసి నడుద్దాం..

**జిల్లా జడ్జి కినూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బార్ అసోసియేషన్**



కంఠేశ్వర్ : భూతకాలాన్ని ,వర్తమాన కాలంతో సరిచూసుకుని భవిష్యత్ కాలంతో కలిసి నడవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్,ఉపాధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి వసంత్ రావు, కార్యదర్శి సురేష్ దొన్పాల్,కోశాధికారి దీపక్ లు నూతన సంవత్సరం శుభవేళ పూలమాలలు, మిఠాయిలు తనకు అందజేసిన సందర్భంలో మూడేళ్ళ పదవి కాలంలో నిజామాబాద్ బార్ అసోసియేషన్ సభ్యుల సహాయ, సహకారాలు మరువలేనివని తెలిపారు. బార్ అండ్ బెంచ్ మధ్య నెలకొన్న తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటు నూతన సంవత్సరాధితో పయనిద్దామని ఆమె అన్నారు. బార్ అండ్ బెంచ్ నెలకొల్పిన సంప్రదాయాలను కొనసాగిస్తామని బార్ అధ్యక్షుడు జగన్ పేర్కొన్నారు.

# సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయి బీటెక్ విద్యార్థి ఆత్మహత్య

కరీంనగర్: బంగారు భవిష్యత్ ఉన్న యువకుడు సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయి తనువు చాలించాడు. తల్లిదండ్రులకు తెలిస్తే..ఏమంటారనే భయంతో ఈ అఘాత్యాయానికి పాల్పడ్డాడు. ఎదిగిన కొడుకు.. కళ్ల ముందే చనిపోవడంతో పేరెంట్స్ తట్టుకోలేక కన్నీరు, మున్నీరుగా విలపిస్తున్నారు.కరీంనగర్ జిల్లా వీణవంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన గుమ్మడి సృజన్ ఉమా దంపతుల పెద్ద కుమారుడు రిషి వర్ధన్ డిప్లమా పూర్తి చేశాడు. పై చదువుల కోసం ప్రిపేర్ అవుతున్నారు. చదువులో మంచి ప్రతిభను చూపేవాడు వర్ధన్. ఇటీవల రిషి వర్ధన్ కు టెలిగ్రామ్ లో వచ్చిన మెసేజ్ ను ఓపెన్ చేశాడు. మా కంపెనీలో పెట్టుబడి పెడితే లాభాలు డబుల్ వస్తాయని ఆశ చూపారు. మొదటగా 5000, 6000, 25000, 65000 వరకు పెట్టాడు. తరువాత 1,50,000 ప్రాఫిట్ చూపించారు. మరిన్ని డబ్బులు పెడితే.. ఇంకా డబ్బులు వస్తాయని మాయ మాటలు చెప్పారు. ఇది నమ్మి మరింత పెట్టుబడి పెట్టాడు.మోసగాళ్లు 2 లక్షల 50 వేలు కడితే మీ డబ్బులు రిఫండ్ చేసుకోవచ్చని చెప్పారు. అయితే కొద్ది నిమిషాల్లో అకౌంట్లో అప్పటికే డబ్బులు పూర్తిగా అయిపోయాయి. ప్రాఫిట్ డబ్బులు విత్ డ్రా చేసుకోవడానికి ఆప్షన్ ఇవ్వలేదు. చాలా సార్లు ప్రయత్నం చేశాడు. ఎలాంటి సమాధానం రాలేదు. దీంతో మోసపోయానని గుర్తించారు. ట్రాన్స్ఫర్ చేసిన డబ్బులు మొత్తం లాగేసుకున్నారు. అయన అకౌంట్ నిల్ గా మారిపోయింది. రిషి వర్ధన్ తల్లిదండ్రులకు ఏం సమాధానం చెప్పాలో అర్థం కాక మానసికంగా ఇబ్బంది పడ్డారు. డబ్బుల పోయిన విషయం ఇంట్లో తెలిస్తే ఏం అవుతుందోనన్న భయంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆత్మహత్యకు ముందు రిషి వర్ధన్ ఓ సుసైడ్ నోట్ రాశాడు. ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్కూల్ నుంచి వచ్చిన తమ్ముడు కిటికీలో నుంచి చూసి అన్న ఉరివేసుకున్నాడని కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి తలుపులు పగలగొట్టి హాస్పటల్ కు తరలించే లోపే మృతి అతడు మృతిచెందాడు. కన్న కొడుకు విగత జీవిగా మారడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. "అమ్మ, నాన్న నేను మోసపోయాను నా చావుకు ఎవరు కారణం కాదు" అని సూసైడ్ నోట్లో రాసి చనిపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు రోదనలు మిన్నంటాయి. సైబర్ మోసాలు రోజుకో చోట జరుగుతూనే ఉన్నాయి. ప్రజలను చైతన్య చేసేందుకు ఎంత ప్రయత్నించినా మోసాలు ఆగడం లేదు. ఇప్పటికే కరీంనగర్ జిల్లాలో క్రైమ్ రేట్ లో 61 శాతం ఆర్థిక పరమైన సైబర్ మోసాలే ఉన్నాయని పోలీసుల లెక్కలు చెబుతున్నాయి. మొబైల్ లో వచ్చే మెసేజ్ లకు, కాల్ సెంటర్ల నుంచి వచ్చే ఫోన్ లకు రెస్పాండ్ కావద్దని పోలీసులు కోరుతున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సైబర్ నేరగాళ్లు తమ మోసం చేసే తీరును మార్చుకుంటున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉంటే తప్ప మోసాల నుంచి బయటపడే పరిస్థితి లేదన్నారు పోలీస్ అధికారులు. ప్రస్తుతం సైబర్ మోసంతో బీటెక్ విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం పట్ల పోలీసులు విచారం వ్యక్తం చేస్తూ కేసు నమోదు చేసి దర్యాప్తు చెప్పారు.

# డ్రగ్స్ రాకెట్ అక్రమార్కులపై 573 కేసులు

**- డీసీఏ వార్షిక నివేదికను ఆవిష్కరించిన మంత్రి దామోదర రాజనర్సింహ**

హైదరాబాద్: గత సంవత్సరం ఔషధాల అక్రమార్కులపై 573 కేసులను డ్రగ్స్ కంట్రోల్ అథారిటీ (డీసీఏ) అధికారులు నమోదు చేశారు. హైదరాబాద్‌లోని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నివాసంలో డీసీఏ వార్షిక నివేదిక -2024ను డైరెక్టర్ జనరల్ కమలాసన్ రెడ్డితో కలిసి మంత్రి ఆవిష్కరించారు. అంతకు మందు ఏడాది అంటే 2023లో కేవలం 56 కేసులు మాత్రమే నమోదు అయ్యాయి. గతేడాది వైద్యారోగ్యశాఖ నకిలీ మందుల రహిత రాష్ట్రమే లక్ష్యంగా ప్రయత్నాలు మొదలుపెట్టి ఒక్క ఏడాదిలో పదింతలు అధికంగా కేసులను నమోదు చేసింది. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ డీసీఏను మరింత బలోపేతం చేయనున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో నిషేధిత, నకిలీ మందులు, ఎంఆర్పీ ఉల్లంఘనలకు పాల్పడుతున్న వారిపై, ఇతర రాష్ట్రాల నుండి అక్రమంగా రాష్ట్రానికి సరఫరా చేస్తున్న డ్రగ్స్ రాకెట్‌కు పాల్పడుతున్న అక్రమార్కులపై కఠినంగా వ్యవహరిస్తున్నట్టు తెలిపారు. డీసీఏ అధికారులను మంత్రి అభినందిం చారు. మందుల కొనుగోలు పట్ల ప్రజలు అవగాహన పెంచుకోవాలని మంత్రి సూచించారు.

# ఓటర్ కార్డు ఓటుకు గ్యారంటీ కాదు..

హైదరాబాద్: ఓటర్ కార్డు ఉన్నంత మాత్రాన ఓటేసే హక్కు ఉన్నట్లు కాదని ఢిల్లీ చీఫ్ ఎలక్షన్ కమిషనర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. త్వరలో ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఢిల్లీలో ఓటర్ల జాబితాను అప్ డేట్ చేస్తున్నారు. జనవరి 1 తో పద్దెనిమిదేళ్లు నిండిన వారికి ఓటు హక్కు కల్పించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. యువతలో అవగాహన పెంచేందుకు పలు కార్యక్రమాలు, ఓటరు నమోదు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అర్హులను ఓటర్ జాబితాలో చేర్చడంతో పాటు అనర్హులు, మరణించిన వారి పేర్లను తొలగిస్తున్నారు. ఇందులో భాగంగా గతేడాది ఆగస్టులో బూత్ లెవల్ ఆఫీసర్లు ఇంటింటి సర్వే నిర్వహించారని సీఈసీ వెల్లడించారు. ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించి, కొత్త ఓటర్ల పేర్లను చేర్చి మొత్తంగా సవరించిన ఓటర్ల జాబితాను ఈ నెల 6న విడుదల చేయనున్నట్లు ఢిల్లీ సీఈసీ ఆఫీసు ఓ ప్రకటనలో తెలిపింది. ఈ క్రమంలోనే తప్పుడు పత్రాలతో ఓటర్ ఐడీ పొందిన ఎనిమిది




మందిపై కేసులు నమోదు చేసినట్లు వివరించింది. ఒకటి కంటే ఎక్కువ ఐడీ కార్డులు కలిగి ఉండడం కూడా శిక్షార్హమైన నేరమని పేర్కొంది. ఓటర్ కార్డు ఉందంటే ఓటేసేందుకు గ్యారంటీ కాదని తెలిపింది.

# దుండగులను శిక్షించాలి

**– ప్రధానోపాధ్యాయుడిపై దాడి అవమానకరం : టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చావ రవి, వెంకట్**

**– బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి : కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి టి. స్కైలాబ్ బాబు**

**– తుక్కుగూడలో ప్రధానోపాధ్యాయుడు రాములుకు టీఎస్ యూటీఎఫ్, కేవీపీఎస్ బృందం పరామర్శ**

రంగారెడ్డి: ప్రధానోపాధ్యాయుడు రాములుపై జరిగిన దాడి యావత్ ఉపాధ్యాయ లోకానికి అవమానకరమని, రాములుపై దాడిచేసిన కాషాయ మూకలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చావ రవి, వెంకట్, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా తుక్కగూడలోని ప్రభుత్వ పాఠశాలలో అయ్యప్ప మాల వేసుకున్న బాలునికి ప్రధానోపాధ్యాయుని కాలు తగిలిందని కాషాయ మూకలు పాఠశాలపై దాడి చేసి ప్రధానోపాధ్యాయుడిని గాయపరిచిన సంగతి తెలిసిందే. ఈ విషయమై ఉపాధ్యాయుడు రాములును ఆయన నివాసంలో టీఎస్ యూటీఎఫ్, కేవీపీఎస్, ప్రజా సంఘాల బృందాలు పరామర్శించాయి. ఈ సందర్భంగా చావ రవి, వెంకట్ మాట్లాడుతూ.. తుక్కుగూడ ప్రధానోపాధ్యాయుడిపై దౌర్జన్యం చేసి దాడి చేసిన దుండగులను శిక్షించాలన్నారు. ఘటన జరిగి పది రోజులు అయినా విద్యాశాఖ అధికారులు నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరించడం శోచనీయమ ని అన్నారు. ఈ దాడిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే.. ఆ కేసును వెనక్కి తీసుకోవాలని బెదిరింపులకు గురిచేస్తూ భయాందోళనకు గురి



చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి పాఠశాలపై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించి ఉపాధ్యాయుల మనోభావాలను కాపాడాలని కోరారు. సందర్శించిన వారిలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు బోడ సామేల్, కందుకూరి జగన్, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగయ్య, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోపాల్‌నాయక్, వెంకటప్ప, తదితరులు ఉన్నారు.

# పసికందు ప్రాణం నిలిపిన నిలోఫర్ వైద్యులు

**– సుడాన్ దేశ దంపతుల బిడ్డకు ఉచితంగా వైద్యం**

సిటీ: సుడాన్ దేశానికి చెందిన దంపతుల నెలరోజుల పసి బిడ్డకు హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆస్పత్రి వైద్యులు అరుదైన చికిత్స అందించి ప్రాణం నిలిపారు. అత్యంత విషమ పరిస్థితుల్లో ఉన్న బాబుకు చికిత్స అందించి, వ్యాధిని పూర్తిగా నయం చేశారు. సుమారు నెల రోజులపాటు నిలోఫర్‌లో పూర్తి ఉచితంగా వైద్యం అందించారు. వివరాల్లోకెళ్తే.. సుడాన్ దేశానికి చెందిన దంపతులు ఐవీఎఫ్ ద్వారా బిడ్డను కనేందుకు ఏడాది కిందట హైదరాబాద్‌కు వచ్చారు. ఇక్కడి ఓ కార్పొరేట్ ఆస్పత్రిలో ఐవీఎఫ్ చేయించుకోగా, నెల రోజుల కిందట మహిళ మగ బిడ్డకు జన్మనిచ్చింది. బాబుకు పుట్టుకతోనే బ్లడ్ ఇన్‌ఫెక్షన్, బ్రెయిన్ ఇన్‌ఫెక్షన్ ఉన్నట్టుగా వైద్యులు గుర్తించారు. లంగ్స్‌లోనూ సమస్య ఉన్నట్టుగా తేల్చారు. బాబు పరిస్థితి విషమంగా ఉండటంతో 6 రోజులపాటు ఐసీయూలో ఉంచి చికిత్స అందించారు. సుడాన్ దంపతుల వద్ద డబ్బులు పూర్తిగా అయిపోవడంతో, బాబును నిలోఫర్‌కు పంపించారు. ఆ బాబును అడ్మిట్ చేసుకున్న నీలోఫర్ వైద్యులు, నెల రోజుల పాటు పూర్తి ఉచితంగా చికిత్స అందించారు. బాబు తల్లిదండ్రులకు భోజన వసతి సైతం ఏర్పాటు చేశారు. బాబు పూర్తిగా కోలుకోవడంతో డిశ్చార్జి చేసినట్టు డాక్టర్ స్వప్న తెలిపారు. తమ బిడ్డను బతికించిన డాక్టర్లకు తల్లి కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు ఇప్పటికే ఐదు సార్లు అబార్షన్



అయిందని, ఏండ్లుగా పిల్లల కోసం తపించామని ఆమె తెలిపారు. ఐవీఎఫ్ ద్వారా పిల్లల్ని కనే అవకాశం ఉందని తెలిసి హైదరాబాద్‌కు వచ్చామన్నారు. అయితే, డెలివరీ తర్వాత బాబు పరిస్థితి విష మించిందని, చావు బతుకుల్లో ఉన్న తమ బిడ్డను నీలోఫర్ వైద్యులు కాపాడారని సంతోషం వ్యక్తం చేశారు. విషమ పరిస్థితిలో ఉన్న బాబుకు చికిత్స అందించిన డాక్టర్ల బృందాన్ని, సూపరింటెండెంట్ డాక్టర్ రవికుమార్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ ఆర్‌వి. కర్ణన్ అభినందించారు.

# ఆ ఇద్దరిలో ఎవరికి...?

హైదరాబాద్: తెలంగాణ కాషాయ దళపతి రేసులో చాలా మంది నేతల పేర్లు వినిపించాయి. బండి సంజయ్‌ని మళ్లీ అధ్యక్షుడిగా నియమిస్తారని ప్రచారం జరిగింది. ఈటల రాజేందర్‌కు పార్టీ పగ్గాలు ఇస్తారని లీకులు వచ్చాయి. డీకే అరుణ, ధర్మపురి అరవింద్, రఘునందన్ రావు, రామచందర్‌రావు పేర్లు పార్టీ అధ్యక్ష రేసులో బలంగా వినిపించాయి. అయితే అందరినీ కలుపుకుపోయే ఫైర్ బ్రాండ్ లీడర్ కోసం అధిష్టానం దృష్టి పెట్టిందటతెలంగాణలో ఎనిమిది ఎంపీలను గెలుచుకున్న బీజేపీ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా అధికారం చేజిక్కించుకోవాలని లెక్కలు వేసుకుంటోంది. అందుకే ఈసారి పార్టీ అధ్యక్షుడి ఎంపికలో చాలా అంశాలను బేరీజు వేసుకుంటోంది. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి రేసులో ఎప్పటికప్పుడు కొత్త పేర్లు బయటికి వస్తుండటంతో ఎంతకు కొలిక్కి రావడం లేకుండా పోయింది. పార్టీలో అంతర్గతంగా ఏ ఇద్దరు నాయకులు కలిసినా కొత్త సారథి ఎవరనే దానిపైనే చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే పలువురు నాయకుల పేర్లు తెరపైకి వస్తుండగా ..వాళ్ల ప్లస్‌లు, మైనస్‌లపై డిస్కషన్స్ జరుగుతున్నాయి. ఇదే సమయంలో బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్ ఎవరైతే బాగుంటుందని అభిప్రాయ సేకరణ చేస్తుందట పార్టీ హైకమాండ్. కాస్త దూకుడుగా ఉంటూ, అందరిని కలుపుకుపోతూ, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేసే నేత కోసం సెర్చ్ చేస్తోందట కమలం పార్టీ అధిష్టానం. తెలంగాణ బీజేపీ చీఫ్‌గా సిట్టింగ్ ఎమ్మెల్యే లేదా ఎంపీని ఎంపిక చేయాలని ఆలోచన చేస్తున్నారట బీజేపీ పెద్దలు. అయితే ఎంపీగా ఉన్న నేతను అధ్యక్షుడిగా నియమిస్తేనే బెటర్ అనే భావనకు బీజేపీ హైకమాండ్ వచ్చిందట. ఈ క్రమంలో తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి రేసులో..ఎనిమిది ఎంపీల్లో ఐదుగురి పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. బండి సంజయ్, ఈటల రాజేందర్, డీకే అరుణ, ధర్మపురి అరవింద్, రఘునందన్ రావు రేస్‌లో ఉన్నారన్నది బీజేపీ వర్గాల సమాచారం. ఈ ఐదుగురిలో ఎవరికి అధ్యక్ష పదవి కట్టబెట్టాలన్నదానిపై సీరియస్‌గా కసరత్తు చేస్తున్నారు హస్తిన పెద్దలు. అయితే ఫైనల్‌గా ధర్మపురి అరవింద్, రఘునందన్ రావు పేర్లను ఢిల్లీ పెద్దలు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోని ఎవరి స్టాయిలో వారు లాబీయింగ్‌నే అరవింద్, రఘునందన్ రావు..ఇద్దరు పార్టీ పెద్దలకు తమ మనసులోని మాట చెప్పుకుని ఎవరి స్టాయిలో వారు లాబీయింగ్ చేస్తున్నారట. అయితే పార్టీ అధిష్టానం మనసులో ఏముందోనన్న సస్పెన్స్ అంతకంతకూ పెరుగుతోంది. మరోవైపు బీసీ అజెండాతో ముందుకు వెళ్ళాలని తెలంగాణ బీజేపీ నేతలు ఢిల్లీ పెద్దలకు చెబుతున్నారట. కానీ, పొలిటికల్ సిచ్యువేషన్‌ను దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకుంటామని అధిష్టానం అంటోందట. దాంతో ఈ సారి రాజకీయ అవసరాల కోణంలో తెలంగాణ అధ్యక్ష ఎన్నిక ఉంటుందన్న టాక్ వినిపిస్తోంది. తెలంగాణలో పక్కాగా పొలిటికల్ అవసరాలు తీర్చేలా కొత్త అధ్యక్షుడి సెలక్షన్ ఉంటుందన్న ఢిల్లీ పెద్దలు ఇప్పటికే ఇండైరెక్ట్‌గా చెప్పేశారట. దీంతో ధర్మపురి అరవింద్, రఘునందన్ రావులలో ఎవరిని తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి వరిస్తుందోనన్న ఉత్కంఠ మాత్రం కంటిన్యూ అవుతోంది.

# సీనియర్ సిటీజేన్స్ డిమాండ్లను పరిష్కరించాలి

**రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్.**

కోరుట్ల: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సీనియర్ సిటీజేన్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ డిమాండ్ చేశారు. కోరుట్ల డివిజన్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ డీవిజన్ కార్యాలయంలో డివిజన్,మండల,గ్రామ ప్రతినిధులకు వయోవృద్ధుల సంరక్షణ చట్టం 2007 నియమావళి 2011 పై అవగాహన కల్పించారు. అనంతరం అసోసియేషన్ ముద్రించిన 2025 క్యాలెండర్లను, సీనియర్ సిటీజేన్స్ పిలుపు పుస్తకాలను హరి ఆశోక్ కుమార్ ఆవిష్కరించి సంఘ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే గుర్తింపు పొందిన తమ అసోసియేషన్ సేవలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి లు అభినందించారన్నారు. సీనియర్ సిటీజేన్స్ కోసం ప్రత్యేక సంక్షేమ శాఖ కేంద్రంలో, రాష్ట్రంలో ఏర్పాటు చేయాలన్నారు. వృద్ధుల సమావేశ భవనం కోసం హైదరాబాద్ లో2 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించి, భవన నిర్మాణం కోసం రూ.10 కోట్ల నిధులు కేటాయించాలని ,ఆర్టీసీ బస్సుల్లో వృద్ధులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని,అన్నీ ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యసేవలు అందించాలన్నారు. అన్ని మున్సిపాలిటీల్లో వృద్ధుల కోసం సమీకృత డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, అసోసియేషన్ కేంద్ర కార్యాలయం కు ప్రభుత్వ భవనం తగు సౌకర్యాలతో కేటాయించాలని, రైల్వే ఛార్జీల్లో వృద్ధులకు ఆపి వేసిన రాయితీలు పునరుద్ధరించాలని, పెన్షనర్ల కు ఆదాయపు పన్ను రద్దు చేయాలని,తల్లిదండ్రుల,వృద్ధుల పోషణ సంక్షేమ చట్టము 2007 లో ప్రతిపాదించిన సవరణ బిల్లు 2019 ని కేంద్రం పార్లమెంట్ లో పెట్టి ఆమోదింప జేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ,జిల్లా కౌన్సెలింగ్ అధికారి పి.సి. హన్మంత్ రెడ్డి, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు, డివిజన్ కౌన్సెలింగ్ అధికారి పబ్బా శివానందం,కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్, కోశాధికారి నల్ల లక్ష్మీ నారాయణ,ఉపాధ్యక్షుడు ఎం.డి. సైఫోద్దీన్, సంయుక్త కార్యదర్శి టి.రాజయ్య, కథలాపూర్ అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, కార్యదర్శి అల్లూరి బాపు రెడ్డి,మేడిపల్లి అధ్యక్షుడు వి.గోవర్ధన్ రావు, కార్యదర్శి ఎం.డి.బురానోద్దీన్, కోరుట్ల, కథలాపూర్, మేడిపల్లి మండలాల ,గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లు

**మంత్రి పొంగులేటి**

**టీఎస్‌పీటీఏ క్యాలెండర్ ఆవిష్కరణ**

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం (టీఎస్‌పీటీఏ) రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హైదరాబాద్‌లోని సచివాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లు అని అన్నారు. దేశంలోనే మొదటి స్థానంలో విద్యారంగాన్ని నిలపడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని చెప్పారు. దానికి ఉపాధ్యాయులు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. పదేండ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియను సజావుగా పూర్తి చేశామని గుర్తు చేశారు. ఆర్థిక విధ్వంసం వల్ల ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారంలో జాప్యం జరుగుతోందని చెప్పారు. పరిస్థితులను బట్టి అన్ని సమస్యలనూ పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. పెండింగ్‌లో ఉన్న పదివేల పీఎస్‌హెచ్‌ఎం పోస్టులను మంజూరు చేసే



విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సంప్రదించి ప్రాథమిక ఉపాధ్యాయులు న్యాయం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌పీటీఏ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ షౌకత్‌అలీ, ఉప ప్రధాన కార్యదర్శి ఆర్ రోహిత్ నాయక్, అసోసియేట్ అధ్యక్షులు ఆర్ మంగా, పి సుధారాణి, అన్వర్‌అలీ, ఎన్ రామలింగం, ఎ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనానికి వచ్చి నిద్రపోయిన దొంగ

హైదరాబాద్: దొంగతనం చేయడం కూడా ఒక ఆర్ట్ అన్న పదం ఊరికే అనలేదు. ఎందుకంటే దొంగతనం కన్నా ముందు అది ఎలా చేయాలి, ఏ టైప్ టెక్నిక్స్ వాడాలి, ఎలా ఎస్కేప్ కావాలి అని పక్కా ప్రణాళిక చేయాలి. ఎంత ప్లాన్ చేసిన కొన్నిసార్లు అది తిప్పికొట్టొచ్చు. కానీ కొన్ని విచిత్రమైన సంఘటనలు జరుగుతూంటాయి ఒక్కోసారి. కొందరు దొంగతనం చేసి, అక్కడే పడుకోవడం లాంటి ఘటనలు ఇప్పటికే చూసి ఉంటాం. అదే తరహాలో మద్యం దుకాణంలో దొంగతనానికి వచ్చిన ఓ దొంగ.. ఫుల్లుగా తాగి అక్కడే పడుకున్నాడు. ఎందుకు వచ్చాడో, ఏం చేస్తున్నాడో తెలియక మత్తులో అక్కడే నిద్రపోయాడు. ఈ ఘటన తెలంగాణలోని మెదక్ జిల్లాలో చోటు చేసుకుంది. నార్సింగిలోని కనకదుర్గ వైన్స్ లో జరిగిన ఈ విచిత్రమైన సంఘటనలో ఓ యువకుడు దొంగతనానికి వచ్చి కౌంటర్లో ఉన్న నగదు, వివిధ బ్రాండ్లకు చెందిన మద్యం బాటిళ్లను ఓ సంచిలో మూట కట్టుకున్నాడు. ఆ తర్వాత షాపులో ఉన్న అన్ని మందు బాటిళ్లను చూసి తాగకుండా ఉండలేకపోయాడు. వెంటనే తాను సర్దుకున్న మూట పక్కన పెట్టి.. తాగి, మత్తులో అక్కడే నిద్రపోయాడు. అలా ఆ రాత్రంతా లిక్కర్ షాపులోనే గడిపేశాడు ఆ దొంగ. ఈ నెల 29 రాత్రి 10 గంటలకు వైన్స్ షాప్ మూసివేసిన నిర్వాహకులు, తిరిగి ఈ నెల 30న ఉదయం తెరవగా అందులో ఇతర రాష్ట్రానికి చెందిన ఓ వ్యక్తి నిద్రపోయి ఉన్నాడు. మరుసటి రోజు ఉదయం వైన్ షాపు తెరిచి చూడగా ఆ దొంగ నిద్రపోతూ కనిపించాడు. పక్కనే పెద్ద సంచిలో మందు బాటిళ్లు, డబ్బులు చూసి నిర్వాహకులు షాక్ అయ్యారు. అదే సమయంలో పైన కప్పు ధ్వంసమై ఉండటం కనిపించటంతో.. దొంగతనానికి వచ్చాడని నిర్ధారించుకున్నారు. దీంతో వైన్ షాప్ నిర్వాహకులు రామాయంపేట పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారమందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని దొంగను మందలించి, అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వైన్స్ నిర్వాహకుల ఫిర్యాదు మేరకు పోలీసులు దొంగపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై స్పందించిన వైన్స్ షాప్ యజమాని పర్శ గౌడ్.. తాము ఆదివారం రాత్రి వైన్స్ మూసివేసి ఇంటికి వెళ్లామని చెప్పారు. మరుసటి రోజు దుకాణం ఓపెన్ చేసి చూసేసరికి ఓ వ్యక్తి నిద్రపోతూ కనిపించాడన్నారన్నారు. ఆ తర్వాత అసలు విషయం గ్రహించి.. వచ్చింది దొంగ అని, మందు తాగి ఆ మత్తులో పడుకుని ఉన్నాడని తెలుసుకున్నామన్నారు. షాప్లోని సీసీ కెమెరాలు, హార్డ్ డిస్క్, డబ్బు, మద్యం సీసాలను సంచిలో మూట కట్టుకున్నాడని చెప్పారు. ఆ తర్వాత మందు తాగి, స్పృహ కోల్పోయాడని తెలిపారు.

# పాలమూరు కాంగ్రెస్ అధ్యక్షుడు ఎవరు...

మహబూబ్ నగర్: మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడి నియామకం కోసం టీ పీసీసీ అన్వేషణ మొదలుపెట్టింది. ప్రస్తుత జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న మధుసూదన్ రెడ్డి గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో దేవరకద్ర నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు. మధుసూదన్ రెడ్డి అధ్యక్ష పదవికి ఎన్నికై రెండేళ్లు గడిచిపోవడం, ఆయన ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో జిల్లా అధ్యక్షుడు నియామకం కోసం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కసరత్తులు మొదలుపెట్టినట్టు తెలుస్తుంది. గడిచిన ఆసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి పాలమూరు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని ఆధిక్యాన్ని చాటింది. మొత్తం 14 సీట్లలో 12 చోట్ల విజయం సాధించింది. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొనసాగుతున్న మధుసూదన్ రెడ్డి గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో కీలకపాత్ర పోషించారు. జిల్లాలోని మహబూబ్ నగర్, దేవరకద్ర, జడ్చర్లలో కాంగ్రెస్ పార్టీనే గెలిచింది. డిసిసి అధ్యక్షుడిగా ఎన్నికైన మధుసూదన్ రెడ్డి ఆ పదవికి పూర్తిస్థాయిలో న్యాయం చేకూర్చాడని టాక్ కూడా ఉంది. ఇక మహబూబ్ నగర్ జిల్లా పరిధిలోని జడ్చర్ల , మహబూబ్ నగర్ , దేవరకద్ర మూడు నియోజక వర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్నారు . ఇలాంటి సమయంలో ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా నడుచుకుంటూ అందరినీ సమన్వయ పరుస్తూ, ప్రతిపక్షాలు ప్రభుత్వం పై చేసే విమర్శలను తిప్పికొడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, పార్టీని మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్ళగలిగే, సమర్థుడైన సత్తా గల నాయకుడి కోసం టీ పీసీసీ వెతుకుతున్నట్లు సమాచారం. ముప్పై ఏండ్ల నుంచి పార్టీకి విధేయతగా పనిచేస్తూ, పార్టీ అధికారంలో ఉన్నా, లేకున్నా, కష్టాల్లో, నష్టాల్లో పార్టీనే అంటిపెట్టుకుని ఉన్న అనేకమంది పార్టీ సీనియర్ నాయకులు అధ్యక్ష పదవిని ఆశిస్తున్నారు. ఈ పదవిని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాలలోని పార్టీ ప్రముఖులు పలువురు ఆశిస్తుండడంతో పార్టీ అధిష్టానానికి అధ్యక్షుడి ఎంపిక ఓ సవాల్ మారింది. పదవిని ఆశిస్తున్న వారంతా అంగబలం, అర్థబలం ఉన్న వారే కావడంతో అందరినీ మెప్పించి, ఒప్పించి వారిలో ఒక్కరిని అధ్యక్షుడిగా ఎంపికచేయడం పీసీసీకి తలకు మించిన భారంగా మారిందట. మహబూబ్ నగర్ జిల్లాలో గల ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాలకు చెందిన పార్టీ సీనియర్ నాయకులనే జిల్లా అధ్యక్షుడిగా నియమించాలని అధిష్ఠానం పై ఒత్తిడి పెంచుతున్నట్లు తెలుస్తోంది. జిల్లాలో ఓటు బ్యాంకు ఉన్న మూదిరాజ్ సామాజిక వర్గంలో బలమైన నాయకుడు సంజీవ్ ముదిరాజ్, ఎన్పీ వెంకటేష్, జిల్లాలో పెద్ద సంఖ్యలో ఉన్న ముస్లిం వర్గంలోని జహీర్ అక్తర్, రబ్బానీ, సిరాజ్ ఖాద్రీ ల పేర్లు కూడా బలంగానే వినిపిస్తున్నాయి. కాగా, ఇప్పటికే పార్టీ అధిష్ఠానం, కొన్ని పరిశీలన చేస్తున్నట్లు తెలుస్తోంది. మహబూబ్ నగర్ ఎమ్మెల్యేలతో టీపీసీసీ చర్చలు కూడా జరిపినట్లు తెలుస్తోంది. మొత్తంగా డీసీపీ నుంచి ఆరడజను మంది నేతలు పోటీ పడుతుండటంతో.. పార్టీ హైకమాండ్ ఎటు తేల్చుకోలేక పోతుదంట. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ డీసీసీ పదవి విషయంలో నేతల నుంచి అసంతృప్తు జ్వాలలు ఎగిసిపడకుండా బంతిని ఎమ్మెల్యేల కోర్టులోనే వదిలేసినట్టు ప్రచారం జరుగుతోంది. ఆ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో డీసీసీ పీఠంపై కూర్చునే నేతలేవరో తెలియాలంటే మరికొంత కాలం ఆగాల్సిందే అంటున్నారు.

# చెట్లు నరకడం నిషేధిత చట్టం అమలు ఎక్కడ..

మద్నూర్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి చెట్లు నాటాలి వాటిని సంరక్షించాలని ప్రతి సంవత్సరం మొక్కలు నాటే కార్యక్రమానికి లక్షలాది రూపాయలు ఖర్చులు చేస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెట్లు నరకడం నిషేధిత చట్టం అమల్లో ఉన్నప్పటికీ చెట్లు నరికిన అలాంటి వాటి పట్ల సంబంధిత శాఖల అధికారులు ఏమాత్రం కన్నెత్తి చూడడం లేదని మండల ప్రజల్లో ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. మొక్కలు నాటి వాటిని సంరక్షించి పెద్దగా కావాలంటే ఏళ్ల తరబడి ఎదురు చూడవలసిన దుస్థితి కానీ పెద్ద పెద్ద చెట్లను నరకడం పర్యావరణానికి ముప్పు వాటిల్లుతున్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు చెట్ల సంరక్షణ పట్ల చొరవ చూపడం లేదని ప్రజల్లో విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. చెట్లను నరకకుండా నిషేధిత చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని



మండల ప్రజలు రాష్ట్ర ప్రభుత్వాన్ని సంబంధిత శాఖల అధికారులను కోరుతున్నారు.

# క్లోజ్ కానున్న మూడు రకాల బ్యాంక్ అకౌంట్లు

ముంబై: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకింగ్ వ్యవస్థలో అనేక మార్పులు చేసింది. బ్యాంకు ఖాతాలకు సంబంధించి కొత్త నిబంధనలు జనవరి 1 నుంచి అమలులోకి రానున్నాయి. ఇది లక్షలాది ఖాతాదారులపై ప్రభావం చూపుతుంది. ఆర్బీఐ సూచనల ప్రకారం మూడు ప్రత్యేక రకాల ఖాతాలు మూసివేయబడతాయి. మోసాల కేసులను అరికట్టేందుకు ఆర్‌బీఐ ఈ చర్య తీసుకుంది. దీంతో బ్యాంకింగ్ రంగంలో పారదర్శకత, భద్రత రెండూ పెరుగుతాయి. కొత్త నిబంధనలతో మోసాల ప్రమాదం కూడా తగ్గుతుంది. ఈ మార్పుల గురించి ముందుగానే తెలుసుకోవడం ప్రతి ఒక్కరికీ చాలా ముఖ్యం. తద్వారా మీరు మీ ఖాతా క్లోజ్ కాకుండా సేవ్ చేసుకోవచ్చుప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో సైబర్ నేరగాళ్లు ప్రజల బ్యాంకు ఖాతాల్లోని సొమ్మును దోచుకోవడానికి గద్దల్లా పొంచి ఉన్నారు. వారు మెసేజ్ లు, ఇమెయిల్‌లు, సోషల్ మీడియా పోస్ట్‌లలో ప్రమాదకరమైన లింక్‌లను పోస్ట్ చేయడం ద్వారా వ్యక్తుల సమాచారాన్ని సేకరించడానికి ప్రయత్నిస్తున్నారు. లేదంటే ఫోన్ కాల్స్ లో అమాయకుల నుంచి బ్యాంకు, వ్యక్తిగత వివరాలు రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. అప్పుడు వారు ఖాతా నుండి అదృశ్యమవుతున్నారు. ఇలాంటి వాటిని అరికట్టేందుకు, కస్టమర్లకు మెరుగైన సేవలు అందించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కీలక చర్యలు తీసుకుంటోంది. ఇది జనవరి 1, 2025 నుండి బ్యాంకింగ్ వ్యవస్థలో కొత్త నిబంధనలను అమలు చేస్తుంది. రిజర్వ్ బ్యాంక్ జనవరి 1 నుండి మూడు రకాల బ్యాంక్ ఖాతాలను మూసివేస్తుంది. ఇది బ్యాంకింగ్‌ను మరింత సురక్షితంగా, పారదర్శకంగా, సమర్థవంతంగా చేస్తుంది. కస్టమర్‌లను డిజిటల్ బ్యాంకింగ్‌ని ఉపయోగించమని ప్రోత్సహించడం , వారి కేవైసీ(నోయువర్ కస్టమర్) వివరాలను అప్‌డేట్ చేయడం కూడా దీని లక్ష్యం. కొత్త సంవత్సరంలో అమల్లోకి వచ్చే కీలక నియమాలు, అవి బ్యాంక్ కస్టమర్‌లను ఎలా ప్రభావితం చేస్తాయనే వివరాలను తెలుసుకుందాం.

డార్మెంట్ అకౌంట్లు : ఇవి చాలా కాలం పాటు, సాధారణంగా రెండేళ్లపాటు ఎలాంటి ట్రాన్సాక్షన్లు జరగని అకౌంట్లు.

ఇన్‌యాక్టివ్ అకౌంట్లు : కనీసం ఒక సంవత్సరం పాటు ఇన్‌యాక్టివ్‌గా ఉన్న అకౌంట్లు.

జీరో బ్యాలెన్స్ అకౌంట్లు : ఇవి ఎలాంటి డిపాజిట్లు లేదా యాక్టివిటీ లేని అకౌంట్లు. చాలా కాలం పాటు జీరో బ్యాలెన్స్ ఉంటే అకౌంట్లు. ఇన్ యాక్టీవ్ ఖాతాలు దుర్వినియోగం లేదా మోసానికి గురయ్యే అవకాశం ఉంది. వాటిని మూసివేయడం వల్ల సిస్టమ్ సురక్షితంగా ఉంటుంది. అలాగే, చాలా కాలంగా ఉపయోగించని ఖాతాలను తొలగించడం వల్ల బ్యాంకులు తమ కార్యకలాపాలను మెరుగ్గా నిర్వహించగలుగుతాయి. కస్టమర్‌లు తమ ఐజఅ వివరాలను అప్‌డేట్ చేస్తారు. డిజిటల్ బ్యాంకింగ్ సేవలను ఉపయోగిస్తారు. యాక్టివ్ ఖాతాల వినియోగంతో, బ్యాంకులు తమ కస్టమర్ల అప్‌డేట్ వివరాలను నిర్వహిస్తాయి. బ్యాంక్ కస్టమర్లపై ప్రభావం బ్యాంక్ కస్టమర్లు తమ ఖాతాలను మూసివేయకుండా నిరోధించడానికి కొన్ని చర్యలు తీసుకోవచ్చు. ఐజఅ వివరాలను అప్‌డేట్ చేయండి. మీ వ్యక్తిగత వివరాలు అప్‌డేట్ అయ్యాయని నిర్ధారించుకోండి. అవి బ్యాంక్ ద్వారా ధృవీకరించబడ్డాయో లేదో క్రాస్ చెక్ చేయండి. క్రమం తప్పకుండా లావాదేవీలు నిర్వహించండి. చిన్న లావాదేవీలు కూడా మీ ఖాతాను యాక్టివ్‌గా ఉంచుతాయి. జీరో బ్యాలెన్స్ ఖాతాలను కూడా మూసివేయకుండా నిర్వహించాలి. కొత్త నిబంధనలకు అనుగుణంగా, సౌలభ్యం కోసం ఆన్‌లైన్ లేదా మొబైల్ బ్యాంకింగ్ సేవలను ఉపయోగించండి. ఈ నిబంధనలను అమలు చేయడంలో బ్యాంకులదే కీలకపాత్ర. వారు కొత్త నిబంధనల గురించి కస్టమర్‌లకు తెలియజేయాలి, వారి ఖాతాలను సక్రియంగా ఉంచడంలో వారికి సహాయపడాలి. డిజిటల్ బ్యాంకింగ్ గురించి అవగాహన కల్పించాలి.

# ఇస్రో సరికొత్త రికార్డ్...

బెంగళూరు: ఇస్రో పెద్ద రికార్డులు సృష్టించింది. అమెరికాకు చెందిన నాసా వంటి అంతరిక్ష సంస్థలకు ఇస్రో గట్టి పోటీనిస్తోంది. తాజాగా, ఇస్రో మరో చరిత్ర సృష్టించింది. శ్రీహరికోట నుంచి పీఎస్ఎల్వీ-సీ60 రాకెట్ నుంచి 2 చిన్న అంతరిక్ష నౌకలను ప్రయోగించారు. భూమికి 470 కిలోమీటర్ల ఎత్తులో రెండు రాకెట్లను డాకింగ్, అన్‌డాకింగ్ చేయడం ఇస్రో చరిత్రలో ఇదే తొలిసారి. అంటే వేల కిలోమీటర్లు.. గంటకు 200 కి.మీ వేగంతో ఎగురుతూ, అంతరిక్షంలో నిర్ధిష్ట ప్రదేశంలో 2 స్పేస్‌క్రాఫ్ట్‌లను కలపడం-స్పేస్ డాకింగ్ ప్రయోగాలకు ఉద్దేశించిన ఖూఒఎ-అ60ని ఇస్రో ప్రయోగించిందిస్వీయ పరిజ్ఞానం, స్వదేశీ యువ శాస్త్రవేత్తలతో తెలుగు నేలపై రూపకల్పన చేసిన స్పేస్ డెక్స్.. స్పాడెక్స్ గా పిలిచే ఈ ఉపగ్రహాన్ని.. ఇస్రో ప్రయోగ కేంద్రమైన తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ థావన్ స్పేస్ సెంటర్ నుంచి నింగిలోకి పంపింది. ఖూఒఎ సిరీస్‌లో ఇది 62వ ప్రయోగం కాగా ఇప్పటివరకు 59 ప్రయోగాలు విజయవంతమయ్యాయి. ఇక ఖూఒఎ కోర్ అలోన్ దశతో చేసే 18వ ప్రయోగం కావడం విశేషం. ఈ మిషన్ విజయవంతం అయిన తర్వాత, భారతదేశం అమెరికా, రష్యా, చైనా ఎలైట్ క్లబ్‌లో చేరింది. మోఖీూ ఈ మిషన్ పేరు స్పేస్ డాకింగ్ ప్రయోగం అంటే నాజూజీఆవలీ గా భావిస్తారు. ఈ డాకింగ్ సిస్టమ్‌పై ఇస్రో ఇప్పుడు పేటెంట్ తీసుకోవడం భారతదేశానికి గర్వకారణం. ఎందుకంటే, సాధారణంగా ఏ దేశమూ డాకింగ్, అన్‌డాకింగ్ క్లిష్టమైన వివరాలను వెల్లడించదు. అందువల్ల మోఖీూ దాని స్వంత డాకింగ్ యంత్రాంగాన్ని సృష్టించుకోవలసి వచ్చింది. అంతరిక్షంలో సొంతంగా స్పేస్ స్టేషన్‌ను నిర్మించాలనే కల, చంద్రయాన్-4 విజయం ఈ మిషన్‌పై ఆధారపడి ఉంటుంది. ఈ మిషన్‌లో 2 అంతరిక్ష నౌకలు ఉన్నాయి. ఒకదాని పేరు టార్గెట్. కాగా మరొకదాని పేరు చేజర్. రెండింట బరువు 220 కిలోలు. ఖూఒఎ-అ60 రాకెట్ నుండి 470 కి.మీ ఎత్తులో రెండు వ్యోమనౌకలను వేర్వేరు దిశల్లో ప్రయోగించనున్నారు. ఈ సమయంలో టార్గెట్, ఛేజర్ వేగం గంటకు 28 వేల 800 కిలోమీటర్లకు చేరుకుంటుంది. డాకింగ్ ప్రక్రియ ప్రారంభించిన 10 రోజుల తర్వాత ప్రారంభమవుతుంది. అంటే టార్గెట్, ఛేజర్ ఒకదానితో ఒకటి అనుసంధానించి ఉంటాయి. ఛేజర్ వ్యోమనౌక సుమారు 20 కిలోమీటర్ల దూరం నుండి లక్ష్య వ్యోమనౌక వైపు కదులుతుంది. దీని తరువాత, ఈ దూరం 5 కిలోమీటర్లకు, ఆపై ఒకటిన్నర కిలోమీటర్లకు తగ్గుతుంది. ఆ తర్వాత అది 500 మీటర్లుగా మారుతుంది. ఛేజర్, టార్గెట్ మధ్య దూరం 3 మీటర్లు ఉన్నప్పుడు.. డాకింగ్ ప్రక్రియ అంటే రెండు అంతరిక్ష నౌకలను కలిపే ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఛేజర్, టార్గెట్ కనెక్ట్ అయిన తర్వాత విద్యుత్ శక్తి బదిలీ అవుతుంది. ఈ మొత్తం ప్రక్రియ భూమి నుండే నియంత్రించడం జరుగుతుంది. ఈ మిషన్ ఇస్రోకి ఒక పెద్ద ప్రయోగం, ఎందుకంటే భవిష్యత్ అంతరిక్ష కార్యక్రమాలు ఈ మిషన్‌పై ఆధారపడి ఉంటాయి. ఈ డాకింగ్-అన్‌డాకింగ్ టెక్నిక్ చంద్రయాన్-4 మిషన్‌లో ఉపయోగించడం జరుగుతుంది. అంటే చంద్రయాన్-4 మిషన్ విజయం స్పేస్‌ఎక్స్ విజయంపై ఆధారపడి ఉంటుంది. ఈ మిషన్ సాంకేతికత నాసా వంటి దాని స్వంత అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించడానికి ఉపయోగించ జరుగుతుంది. ఇది కాకుండా, ఉపగ్రహ సర్వీసింగ్, ఇంటర్‌ప్లానెటరీ మిషన్‌లు, చంద్రునిపైకి మానవులను పంపడానికి కూడా ఈ సాంకేతికత అవసరం. ఇస్రో ప్రకారం, ఒకే మిషన్‌ను అనేక దశల్లో ప్రారంభించినప్పుడు ఈ సాంకేతికత అవసరం.

# గ్రాడ్యుయేట్ ఎన్నికకు గులాబీ దూరమేనా..?

కరీంనగర్: ఎన్నిక ఏదైనా.. రాష్ట్రంలో ఏ మూలన ఏ పోస్ట్‌కు ఎలక్షన్స్ జరిగినా..ఒకప్పుడు గులాబీ పార్టీ హవానే వేరు. బీఆర్ఎస్ పార్టీకి పోటీగా అభ్యర్థిని బరిలోకి దింపాలంటేనే ఆలోచించే పరిస్థితి. సీన్ కట్ చేస్తే ఇప్పుడదే పార్టీ..పోటీ చేయాలా వద్దా అని డైలమాలో ఉందట. కంచుకోటగా ఉన్న ఆ నాలుగు జిల్లాల్లో వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కంటెస్ట్ చేయొద్దని భావిస్తోందట. ఆశావహులు ఉన్నా..టికెట్ కోసం నేతలు పోటీ పడుతున్నా.. అధిష్టానం మాత్రం రుకో జర సబర్ కరో అంటోందట. మార్చిలో కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సీటుకు ఎన్నికలు రాబోతున్నాయి. ఆ సీటులో సీనియర్ నేత జీవన్‌రెడ్డి సిట్టింగ్ ఎమ్మెల్సీగా ఉన్నారు. గతంలో ఈ సీటును రెండుసార్లు గెలుచుకుంది బీఆర్ఎస్. కానీ ఇప్పుడు పోటీ చేయాలంటేనే ఆలోచిస్తోంది. తెలంగాణ ఉద్యమ సమయంలో కోరి మరీ ఎన్నికలను తెచ్చుకున్న గులాబీ పార్టీ అపోజిషన్‌లోకి వచ్చేసరికి డీలా పడిపోయింది. అంతేకాదు వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఫైట్‌లో ఓటమి..లోక్‌సభ ఎన్నికల్లో పరాభవంతో..కారు రూట్ మార్చినట్లు కనిపిస్తోంది. పోటీ చేసి ఓడిపోతే..పార్టీ వీక్ అయిందన్న టాక్ పోతుంది..అందుకే పోటీనే చేయకపోతే బెటరనే ఆలోచన చేస్తున్నారట గులాబీ బాస్. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రులు, ఉపాధ్యాయ మండలి సభ్యుల ఎన్నికలు, కరీంనగర్ స్థానిక సంస్థల కోటా మండలి ఎన్నికలు వచ్చేనెల మార్చి నాటికి పూర్తి కావాల్సి ఉంది. శాసనమండలి ఎన్నికలు కావడంతో సిట్టింగ్ శాసన మండలి సభ్యుల పదవీకాలం పూర్తికాకముందే ఈ ఎన్నికలను ఎన్నికల సంఘం పూర్తి చేస్తుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో ఈ మూడు సీట్లలో పోటీపై గులాబీ పార్టీ ఓ నిర్ణయానికి రాలేకపోతోంది. ప్రస్తుత రాజకీయ పరిణామాలను దృష్టిలో పెట్టుకుని ఈ ఎన్నికలకు బీఆర్ఎస్ దూరంగానే ఉండాలన్న అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఎంతోమంది ఆశావహులు పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నా..పార్టీ పెద్దలు మాత్రం ఈ వ్యవహారంపై దృష్టి పెట్టకపోవడంతో నేతలు కూడా ఆశలు వదులుకుంటున్నట్లు తెలుస్తోంది. సాధారణ ఎన్నికలతో పోలిస్తే అతి తక్కువ మంది ఓటర్లు ఉండే ఈ ఎన్నికల్లో పోటీ చేసినా సానుకూల ఫలితాలు దక్కే అవకాశం లేదని గులాబీ పార్టీ అంచనా వేస్తుందట. ఈ స్థానాల్లో ప్రస్తుతం బీఆర్ఎస్‌కు ప్రాతినిధ్యం లేకపోయినా..ప్రస్తుత పరిస్థితుల్లో పోటీ చేసినా విజయం దక్కించుకోలేమన్న అభిప్రాయంతో గులాబీ దళపతి ఉన్నట్లు టాక్. అందుకే పోటీకి దూరంగా ఉండాలన్న సంకేతాలు ఇచ్చారని తెలుస్తోంది. కొంతమంది ఆశావాహులు పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియలో చురుకుగా పాల్గొన్నా..పార్టీ నిర్ణయం తీసుకోకపోవడంతో డిఫెన్స్‌లో పడ్డట్టు తెలుస్తుంది. పార్టీ అధికారికంగా అభ్యర్థిని అనౌన్స్ చేసి సహకరిస్తేనే పోటీకి తాము సిద్ధమన్న అభిప్రాయాన్ని కొంతమంది నేతలు వ్యక్తం చేస్తున్నారు. ఇక పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల విషయం ఇలా ఉంటే..స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ప్రభావం చూపించకపోవచ్చని గులాబీ పార్టీ నేతలు భావిస్తున్నారట. ఈ కారణంగానే ఎన్నికలకు దూరంగా ఉండాలన్న అభిప్రాయంతో బీఆర్ఎస్ అధినేత ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేసరికి గులాబీ పార్టీ అధిష్టానం ఆలోచన మారుతుందా..లేక పోటీకే దూరంగానే ఉంటారా అన్నది వేచి చూడాలి.

# వేసవి లోపు పెద్దపల్లి కునారం రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి ప్రతినిధి: రాబోయే వేసవి లోపు పెద్దపల్లి కూనారం రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఒక వైపు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి కూనారం రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ 119 కోట్ల 50 లక్షల వ్యయంతో పెద్దపల్లి కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రభుత్వం నిర్మిస్తుందని తెలిపారు. పెద్దపల్లి కూనారం ఆర్.ఓ.బీ బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన పెండింగ్ భూ సేకరణ డిమాండ్ నోటీస్ జనరేట్ చేసి ఆర్ అండ్ బి అధికారులకు అప్పగించాలని కలెక్టర్ సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు విడుదలైన నేపథ్యం లో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని, వచ్చే సమ్మర్ సీజన్ లోపు కనీసం ఒకవైపు ఆర్.ఓ.బీ పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటు లోకి తీసుకుని రావాలని కలెక్టర్ ఆదేశించారు. రైల్వే ఓవర్ బ్రిడ్జికి సంబంధించిన సర్వీస్ రోడ్డు పనులు సమాంతరంగా జరగాలని, వీటిని సమ్మర్ నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఈఈ భావ్ సింగ్, తహసిల్దార్ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మూసీ పనులు మళ్లీ ప్రారంభం

హైదరాబాద్: మూసీ ప్రాజెక్టు ఊసే ఈ మధ్య కాలంలో వినిపించడం లేదు. మూసీ నది ప్రక్షాళన చేపట్టాలని భావించిన తెలంగాణ ప్రభుత్వం అందుకు అనుగుణంగా అడుగులు వేసింది. కొన్ని రోజులు జీహెచ్ఎంసీ అధికారులు హడావిడి చేశారు మూసీ నదీ పరివాహక ప్రాంతంలో ఉన్న ఇళ్లకు నోటీసులు అందించారు. కొన్ని ప్రాంతాల్లో ఇళ్లను ఖాళీ చేయించారు. వారికి డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించి అక్కడకు తరలించగలిగింది. ఇక ప్రాజెక్టు ఊపందుకుంటుందన్న సమయంలో కొద్ది రోజుల నుంచి ఆ ప్రాజెక్టు గురించి ఇటు అధికారులు కానీ, ఇటు ప్రభుత్వం కానీ పట్టించుకోలేదు. న్యాయపరమైన చిక్కులు ఎదురుకావడంతో పాటు పూర్తి స్థాయిలో ఒకేసారి మూసీ నదీ పరివాహక ప్రాంతంలో నివాసాలను తొలగించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు కనిపిస్తుంది. సంక్రాంతి తర్వాత పనులు ప్రారంభమవుతాయని తెలుస్తోంది. మూసీ నదీ పరివాహక ప్రాంతంలో ఆక్రమించుకుని ఇళ్లు నిర్మించుకున్న వారికి ఇప్పటికే డబుల్ బెడ్ రూం ఇళ్లను ప్రభుత్వం కేటాయిస్తూ వస్తుంది. దీంతో కొత్త ప్రతిపాదనలను కూడా ప్రభుత్వం సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. పేదలయితే డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించడం ఇప్పటికే నిర్ణయం అయిపోయింది. దీనిపై ఎవరికీ ఎలాంటి అభ్యంతరం లేదు. అలాగే కొన్ని ప్రాంతాల్లో సొంత భవనాలను నిర్మించుకుని ఏళ్ల తరబడి నివాసముంటున్నారు. వారికి అన్ని అనుమతులున్నాయి. అలాంటి వారిని అక్కడి నుంచి వారి అనుమతితోనే భవనాలను కూల్చి వేయాలన్న ఆలోచనతో రేవంత్ సర్కార్ ఉన్నట్లు అధికారిక సమాచారం. కొత్త ఏడాదిలో మూసీ నది పునరుజ్జీవం పనులు ప్రారంభం చేసేందుకు సిద్ధమయ్యారు ఇందుకోసం తొలి నాళ్లలో ప్రస్తుతముంటున్న భవనానికి సమీపంలోనే ప్రభుత్వ స్థలం ఉంటే రెండు వందల గజాల స్థలం ఇవ్వాలని నిర్ణయించారు. కానీ మరో ప్రతిపాదన కూడా తెరమీదకు వచ్చింది. మూసీ నిర్వాసితులకు అండగా ఉండేందుకు రేవంత్ ప్రభుత్వం సిద్ధమయింది. అందులో భాగంగా భూసేకరణ చట్టంప్రకారం పరిహారంతో పాటు బాధితుల కోసం 15వేల ఇళ్లను కేటాయించనుంది. దీంతో పాటు బాధితులు ఇల్లు కట్టుకునేందుకు అవుటర్ రింగ్ రోడ్డు చుట్టూ 150 గజాల స్థలం ఇవ్వాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రతిపాదనతో వస్తే నిర్వాసితులు అంగీకారం తెలిపే అవకాశముందని ప్రభుత్వం అంచనా వేస్తుంది. మొత్తం మీద మరికొన్ని రోజుల్లోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మూసీ ప్రాజెక్టును మళ్లీ యాక్టివ్ చేసి నదీ పరివాహక ప్రాంతంలో ఉన్న నివాస భవనాలను కూల్చివేసే ప్రక్రియను ప్రారంభిస్తారని తెలిసింది.

# రైతులకు భరోసా ఎప్పుడు...

నిజామాబాద్: పీఎం కిసాన్ పేరిట కేంద్ర ప్రభుత్వం ఏడాది రూ.6 వేలు రైతన్నలకు పెట్టుబడి సాయం అందిస్తుంది. మూడు విడతల్లో రూ.2 వేలు చొప్పున రూ.6 వేలు రైతుల ఖాతాల్లో జమ చేస్తుంది. పీఎం కిసాన్ నిధులు కలిగి ఏటా రూ.20 వేలు అని ఏపీలో, రూ.15 వేలు అని తెలంగాణలో ప్రస్తుత అధికార పార్టీలు ఎన్నికల హామీల్లో ప్రకటించాయి. హామీలు ప్రకటన ముందు పార్టీలు..అమల్లో వెనుకడుగు వేస్తున్నాయి. ఏపీలో 'అన్నదాత సుఖీభవ' పేరుతో ఈ పథకాన్ని అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇటీవలె వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు...పెట్టుబడి సాయంపై ప్రకటన చేశారు. సంక్రాంతి తర్వాత అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తామని ప్రకటించారు గతంలో పంటల సాగుకు ముందు రైతు భరోసా పేరిట రూ.15 వేలు పెట్టుబడి సాయం అందించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి వచ్చి ఆరు నెలలు దాటినా రైతులకు ఇస్తామన్న రూ.20 వేలు అన్నదాత సుఖీభవ పథకం అమలుకు నోచుకోలేదు. దీంతో చాలా మంది రైతులు పెట్టుబడి కోసం అప్పులు చేసే పరిస్థితి నెలకొంది. ఈ ఏడాది రబీ సాగు ఆశాజనకంగా ఉంది, సకాలంలో వర్షాలు కురవడంతో సాగు కోసం రైతన్న పొలాలు సిద్ధం చేసుకుంటు న్నారు. ప్రభుత్వం రైతులకు సకాలంలో అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేసి, పంటలకు మరింత ఊతం ఇవ్వాలని పలువురు రైతులు కోరుతున్నారు. ఖరీఫ్ ముగిసి రబీ వస్తున్నా...ఏపీ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయలేదని విమర్శలు వస్తున్నాయి. రాష్ట్రంలో 52 లక్షల మంది రైతులకు ఆ పథకం వర్తింపచేయాలంటే భారీగా నిధులు కావాలని, కానీ బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.4500 కోట్లు మాత్రమే కేటాయించిందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. అన్నదాత సుఖీభవ పథకం కింద అర్హులైన రైతులకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తామని ఎన్నికల సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబు హామీ ఇచ్చిన విషయం తెలుస్తోంది. ఈ విషయాన్ని టీడీపీ మేనిఫెస్టోలో పెట్టింది. ఈ పెట్టుబడి సాయం ఎప్పుడు అందుతుందా అని రైతన్నలు ఎదురు చూస్తున్నారు. ఇక తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పేరుతో ఎకరాకు రూ. 10 వేలు రెండు విడతల్లో ఇచ్చేది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని రైతు భరోసా పేరుతో ఎకరాకు రూ. 15 వేలు ఇస్తామని ప్రకటించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది దాటుతున్నా... ఇంకా విధివిధానాల కసరత్తే జరుగుతోంది. రుణమాఫీ, సన్న ధాన్యం బోనస్ తో రైతులకు ఉపశమనం కలిగించినా... రైతు భరోసా కోసం అన్నదాతలు ఎదురుచూస్తున్నారు. రైతు భరోసా విధి విధానాలపై ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసింది. ఈ సబ్ కమిటీ ఇప్పటికే ప్రతిపక్షాలు, నిపుణులు, రైతుల సలహాలు స్వీకరించింది. ఉమ్మడి జిల్లాల వారీగా అభిప్రాయ సేకరణ కూడా చేసింది. రైతు భరోసాను రైతు బంధు మాదిరిగా భూరికార్డుల ఆధారంగా కాకుండా.. సాగు భూమి లెక్కల ఆధారంగా అందించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది. గత ప్రభుత్వంలో రైతు బంధుకు పరిమితి లేదు. కొండలు, గుట్టలు, రహదారులు, అధికారులు, వ్యాపారులు, ఇలా ఎవరికైనా రైతు బంధు జమ అయ్యేది. కాంగ్రెస్ సర్కార్ అర్హులైన వారికి మాత్రమే రైతు భరోసా అందించాలని నిర్ణయించింది. ఇందుకోసం ఇన్ని ఎకరాలకు రైతు భరోసా అందించాలని పరిమితి విధించనుంది. 5 నుంచి 10 ఎకరాల వరకు రైతులకు రైతు భరోసా అమలు చేయాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. గతంలో రైతుబంధు పట్టా భూములకే వచ్చింది. దీంతో అసైన్డ్ భూములు ఉన్నవారు నష్టపోయారు. కౌలు రైతులకు ప్రయోజనం లేకుండా పోయింది.

ఇవన్నీ గుర్తించిన ప్రస్తుత ప్రభుత్వం వారి గురించి కూడా ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది. వీలైనంత త్వరలో రైతు భరోసా అందించాలని రైతులు కోరుతున్నారు.

# 800 కోట్లకు చేరిన ప్రపంచ జనాభా

న్యూఢిల్లీ: కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టేశాం,,..ఎన్నో సమస్యలు, సవాళ్లతో 2025కి వెల్ కమ్ చెప్పబోతున్నాం. ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సవాళ్లలో జనాభా ఒకటి. ప్రపంచ జనాభా నానాటికి పెరిగి పోతోంది. జనాభా పెరుగుదలపై ప్రపంచ దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.. నియంత్రణ చర్యలు చేపట్టాయి.. అధిక జనాభా నియంత్రణకు ఐక్యరాజ్యసమితి లాంటి అంతర్జాతీయ సంస్థ కూడా దిద్దుబాటు చర్యలు సూచిస్తోంది. ప్రపంప జనాభా పెరుగుదలపై అమెరికా ఆందోళన వ్యక్తం చేసింది. 2024లో ప్రపంచ జనాభా 7.10 కోట్లు పెరిగిందని కొత్త యేడాదిలో 800 కోట్ల మార్క్ దాటుందని జూ సెన్సస్ బ్యూరో అంచనా రిపోర్టును సోమవారం విడుదల చేసింది. 2025 జనవరిలో ప్రతి సెకండ్?కు 4.2 జననాలు, 2.0 మరణాలు ఉంటాయని అంచనా వేసింది. ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక జనాభా ఉన్న దేశాల్లో భారత్ మొదటి స్థానంలో ఉంది. మరోవైపు 2024లో అమెరికా జనాభా 2.6 మిలియన్లకు పెరిగిందని రిపోర్టులు చెబుతున్నాయి. సెన్సెస్ బ్యూరో అంచనా ప్రకారం..కొత్త సంవత్సరంలో 34కోట్లకు (340మిలియన్లకు) చేరుతుందట. ప్రతి 9 సెకండ్లకు ఒక జననం, 9.4 సెకన్లకు ఒక మరణం సంభవిస్తాయని అంచనా వేసింది. అంతర్జాతీయ వలసలతో ప్రతి 23.2 సెకన్లకు జూ జనాభాలో ఒక వ్యక్తిని చేరుతాడని అంచనా వేయబడింది. జననాలు, మరణాలు , నికర అంతర్జాతీయ వలసల కలయిక వలన జూ జనాభా ప్రతి 21.2 సెకన్లకు ఒక వ్యక్తికి పెరుగుతుందని సెన్సస్ బ్యూరో తెలిపింది. ఇప్పటివరకు 2020లలో జూ జనాభా దాదాపు 9.7 మిలియన్ల మంది పెరిగింది. ఇది 2.9 శాతం వృద్ధి రేటు. 2010లలో జూ 7.4 శాతం వృద్ధి చెందింది. ఇది 1930ల తర్వాత అతి తక్కువ రేటు. అయితే ప్రపచం జనాభా ఏడాదితో దాదాపు7 కోట్లు పెరిగినప్పటికీ 2023తో పోలిస్తే..0.9 శాతం తగ్గిందట. 2025లో ప్రపంచ జనాభా 800 కోట్ల మార్క్ ను దాటిందని నివేదికలు చెబుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా సంతానోత్పత్తి రేటు తగ్గుతున్నప్పటికీ జనాభా పెరుగుదల కొనసాగుతోంది. భవిష్యత్తులో ప్రపంచ జనాభా 10.3 బిలియన్లకు చేరుకుంటుందని అంచనా. 2024లో భారతదేశంలో జనాభా పెరుగుదల గత కొన్ని దశాబ్దాలతో పోలిస్తే స్వల్పంగా తగ్గినప్పటికీ అత్యధిక జనాభా కలిగిన దేశాల జాబితాలో భారతదేశం అగ్రస్థానంలో కొనసాగుతోంది. జనాభా పెరుగుదల ఆహారం, నీరు, ఇంధనం వంటి వనరుల కొరత, ఉపాధి అవకాశాలు తగ్గడం, పేదరికం పెరిగే ప్రమాదం, పర్యావరణ కాలుష్యం వంటి సమస్యలతో పాటు గృహనిర్మాణం, రవాణా వంటి సామాజిక సమస్యలు తీవ్రతరం అయ్యే ప్రమాదంపై ఆందోళన, పరిష్కార మార్గాల అవసరాన్ని నొక్కి చెపుతున్నాయి.

# సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ

- కార్పొరేట్ స్థాయిలో శాశ్వత భవనాలు
- మొదటి దశలో నాలుగు జిల్లాల్లో నిర్మాణం
- రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే వారికి సకల సౌకర్యాలు

: రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి వెల్లడి



హైదరాబాద్: రాష్ట్రంలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాల యాలను కార్పొరేట్ హంగులతో అధునా తనంగా నిర్మించ బోతున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌లోని సచివాల యంలో జిల్లా రిజిస్ట్రార్లతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఖజానాకు పెద్ద మొత్తంలో ఆదాయాన్ని అందిస్తున్న ఈ శాఖను మరింత పటిష్ట పరచాలని అధికారులకు సూచించారు. రిజిస్ట్రేషన్లకు వచ్చేవారికి కూర్చోవడానికి కనీసం కుర్చీలు కూడా లేకపోవడంతో చెట్ల కింద, నీడ దొరికిన చోట నిరీక్షిస్తున్నారనీ, ఇకపై ఆ పరిస్థితి ఉండకూడదని అన్నారు. "రాష్ట్రంలో మొత్తం 144 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులున్నాయి. వీటిలో 38 ఆఫీసులు మాత్రమే సొంత భవనాల్లో ఉన్నాయి. మిగతా 105 ఆఫీసులు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. 52 చోట్ల ఆఫీసులకు అవసరమయ్యే భవనాల నిర్మాణానికి ప్రభుత్వం భూమి కేటాయించింది" అని మంత్రికి అధికారులు వివరించారు. భూములు సిద్ధంగా ఉన్న చోట వీలైనంత త్వరగా మోడల్ రిజిస్ట్రేషన్ ఆఫీసులను నిర్మించాలనీ, మిగతా 52 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు సరిపడే స్థలాలను అన్వేషించాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. మొదటి దశలో సంగారెడ్డి జిల్లాలో సంగారెడ్డి, పటాన్‌చెరు, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో మేడ్చల్, కుత్బుల్లాపూర్, ఉప్పల్ కార్యాలయాలను నిర్మిస్తున్నట్టు తెలిపారు. రంగారెడ్డి జిల్లాకు సంబంధించి కందుకూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఫోర్త్ సిటీలో, గండిపేట, శేరిలింగంపల్లి, రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంతో పాటు మూడు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ (తాలిమ్) కార్యాలయంలో నిర్మిస్తున్నట్టు పేర్కొన్నారు. హైదరాబాద్ జిల్లాకు సంబంధించి బంజారా హిల్స్, ఎస్ఆర్‌నగర్, గోల్కొండ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను షేక్ పేట్ ప్రాంతంలో ఒకేచోట నిర్మించేందుకు నిర్ణయించామని తెలిపారు. సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతిని నిర్మూలించేం దుకు వీలుగా సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వాడుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణను తక్షణమే రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

# రోహిత్ శర్మ రిటైర్ అయితే ఆశ్చర్యం లేదు..
## ఎందుకంటే అతను యువకుడు కాదు..!

గత కొన్ని రోజులుగా రోహిత్ శర్మ రిటైర్మెంట్ పై ఊహాగానాలు కొనసాగుతోన్నాయి. ముఖ్యంగా అతడు టెస్ట్ క్రికెట్ నుంచి తప్పుకుంటాడని ప్రచారం జరుగుతోంది.

ప్రస్తుతం ఆస్ట్రేలియాలో జరుగుతున్న బోర్డర్–గవాస్కర్ ట్రోఫీలో రోహిత్ ఘోరంగా విఫలమయ్యారు. ఐదు ఇన్నింగ్స్‌లలో నాలుగు సింగిల్ డిజిట్ స్కోర్‌లను నమోదు చేశాడు. ఐదు ఇన్నింగ్స్‌ల్లో 6.2 సగటుతో కేవలం 31 పరుగులు మాత్రమే చేశాడు. దీంతో అతన్ని జట్టు నుంచి తప్పించాలని డిమాండ్లు వస్తున్నాయి.

ఈ నేపథ్యంలో టెస్ట్ క్రికెట్ రోహిత్ వీడ్కోలు పలికే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. గురువారం ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ప్రెస్ కాన్ఫరెన్స్ తర్వాత రోహిత్ రిటైర్మెంట్ ఊహాగానాలు మరింత తీవ్రమయ్యాయి. ఐదో టెస్ట్ కోసం రెగ్యులర్ కెప్టెన్ ప్లేయింగ్ %శ×%లో కనిపిస్తాడో లేదో నిర్ధారించడానికి గంభీర్ నిరాకరించాడు. తాజాగా రోహిత్ ఆటపై భారత్ మాజీ కోచ్, మాజీ క్రికెటర్, కమెంటెటర్ రవి శాస్త్రి స్పందించారు. అతని కష్టాలు కొనసాగితే రోహిత్ కెరీర్ త్వరగా ముగియవచ్చని పేర్కొన్నాడు.

పెర్త్‌లో జరిగిన ఓపెనింగ్ టెస్ట్‌కు భారత కెప్టెన్ దూరమయ్యాడు. కానీ అతను లేకుండానే జట్టు విజయం సాధించగలిగిందని గుర్తు చేశాడు.



"అతను తన కెరీర్‌పై కాల్ తీసుకుంటాడు. అయితే అతనేమ యువకుడు కాదు. రోహిత్ శర్మ రిటైరైతే అస్సలు షాక్ అవ్వను" అని శాస్త్రి పేర్కొన్నాడు. చాలా మంది యువ ఆటగాళ్లు ఉన్నారని చెప్పాడు. నాణ్యమైన ఆటగాడు శుభ్‌మన్ గిల్ ఉన్నాడు. కానీ అతను ఆడలేదు. అతను బెంచ్ మీద కూర్చుని ఏమి చేస్తున్నాడు అని ప్రశ్నించాడు. సిడ్నీలో జనవరి 3 నుంచి ఐదో టెస్ట్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ ఆడే భారత జట్టులో కీలక మార్పులు చేసే అవకాశం కనిపిస్తోంది. తుది జట్టులో రోహిత్ శర్మ, రిషబ్ పంత్ ఆడడంపై సందిగ్ధత కొనసాగుతోంది.

# సిడ్నీ టెస్ట్ లో రోహిత్ ఆడుతాడా..!

సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో ఆస్ట్రేలియాతో జరిగే చివరి టెస్టులో కెప్టెన్ రోహిత్ శర్మ ఆడతాడా లేదా అనే దానిపై భారత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ స్పష్టత ఇచ్చాడు.

చివరి టెస్ట్ లో రోహిత్ శర్మ ఆడడంపై క్లారిటీ ఇవ్వలేదు. పెర్త్‌లో జరిగిన సిరీస్ మొదటి టెస్ట్ విజయం టీమిండియా మిగతా మూడు మ్యాచ్ ల్లో రెండింటిలో ఓడిపోగా ఒక మ్యాచ్ డ్రా అయింది. దీంతో ఆసీస్ సిరీస్ 2–1 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

మిగతా మూడు మ్యాచ్ ల్లో కెప్టెన్ రోహిత్ శర్మ అందుబాటులోకి వచ్చిన సంగతి తెలిసిందే. అతను ఈ మూడింటిలో విఫలం అయ్యాడు. దీంతో రోహిత్ చివరి టెస్ట్ అడతాడా లేదా అనేది చర్చ జరిగింది. అయితే గంభీర్ మాత్రం రోహిత్ ఆడడంపై స్పష్టత ఇవ్వలేదు. "రోహిత్‌తో అంతా బాగానే ఉంది. చివరి టెస్ట్ లో రోహిత్ ఆడతాడు" అని గంభీర్ పేర్కొన్నాడు. చివరి టెస్ట్ లో ఎవరు ఆడబోతున్నారని ప్రశ్నకు బదులిస్తూ " మేము వికెట్‌ని పరిశీలించి, మా ప్లేయింగ్ %శ×%ని రేపు ప్రకటిస్తామ" అని చెప్పాడు.

కాగా రోహిత్ శర్మ ఈ సిరీస్ ఘోరంగా విఫలమయ్యారు. సీజన్‌లో అతను ఇప్పటివరకు ఆడిన మూడు సిరీస్‌లలో వాటిలో రెండు స్వదేశంలో జరిగాయి. రోహిత్ 15 ఇన్నింగ్స్‌లలో కేవలం 10.93 సగటుతో 164 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో ఒక హాఫ్ సెంచరీ ఉంది. ప్రస్తుతం ఆస్ట్రేలియాతో జరుగుతున్న సిరీస్ లో



కేవలం 31 ??పరుగులే చేశాడు. ఒకసారి మాత్రమే రెండంకెల స్కోరు చేశాడు. దీంతో అతనిపై వేటు వేయాలని డిమాండ్ పెరిగింది.

మరోవైపు రోహిత్ శర్మ రిటైర్మెంట్ తీసుకుంటే మంచిదని మరి కొంతమంది సూచిస్తున్నారు. అయితే అయితే రోహిత్ శర్మకు మొదటి నుంచి టెస్ట్ క్రికెట్ లో రికార్డులు ఏమి లేవు. అతను వన్డే, టీ20 బాగా ఆడతాడని విశ్లేషకులు చెబుతున్నారు. రోహిత్ ఇప్పటి వరకు కేవలం 67 టెస్ట్ లు మాత్రమే ఆడాడు. ఇందులో 12 సెంచరీలు ఉన్నాయి. ఒకసారి డబుల్ సెంచరీ కూడా చేశాడు. వన్డేల్లో మాత్రం రోహిత్ కు ఘనమైన రికార్డు ఉంది. వన్డేల్లో మూడుసార్లు డబుల్ సెంచరీ చేసిన ఏకైక ఆటగాడిగా ఉన్నాడు.

# మను భాకర్, గుకేష్ తో సహా నలుగురికి ఖేల్ రత్న అవార్డు..

క్రీడాకారులకు ఇచ్చే ఖేల్ రత్న అవార్డులను గురువారం కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ ప్రకటించింది. డబుల్ ఒలింపిక్ పతక విజేత షూటర్ మను భాకర్ తో పాటు చెస్ ప్రపంచ ఛాంపియన్ డి గుకేష్ సహా నలుగురు అథ్లెట్లను ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డును ప్రకటించింది. పురుషుల హాకీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్, పారాలింపిక్ గోల్డ్ మెడల్ విజేత ప్రవీణ్ కుమార్‌లకు కూడా ప్రతిష్టాత్మక అవార్డు దక్కనుంది. భారత్ లో క్రీడాకారులకు ఖేల్ రత్న అవార్డును అత్యున్నతమైన క్రీడా గౌరవంగా భావిస్తారు.

క్రీడా మంత్రిత్వ శాఖ అర్జున అవార్డుల కోసం 17 మంది పారా అథ్లెట్లతో సహా 32 మంది అథ్లెట్లను ఎంపిక చేసింది. ఇటీవల ఖేల్ రత్నకు సిఫార్సు చేసిన అథ్లెట్ల జాబితాలో మను బాకర్ పేరు లేదని కొన్ని వార్తా నివేదికలు పేర్కొనడంతో పెద్ద దుమారం చెలరేగింది. మను తండ్రి రామ్ కిషన్, కోచ్ జస్పాల్ రాణా స్నబ్‌పై మండిపడ్డారు. అయితే నామినేషన్ దాఖలు చేసే సమయంలో తన తప్పు జరిగి ఉండవచ్చని మను భాకర్ పేర్కొంది.

22 ఏళ్ల మను భాకర్ ఆగస్టులో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లలో కాంస్య విజేత



ప్రదర్శనతో ఒలింపిక్స్‌లో ఒకే ఎడిషన్‌లో రెండు పతకాలు గెలుచుకున్న తొలి ఇండియన్ అథ్లెట్‌గా నిలిచారు. అదే గేమ్స్‌లో హర్మన్‌ప్రీత్ నేతృత్వంలోని భారత హాకీ జట్టు వరుసగా రెండో కాంస్య పతకాన్ని సాధించింది. ఇక 18 ఏళ్ల గుకేశ్ గత ఏడాది చెస్ ఒలింపియాడ్‌లో చారిత్రాత్మక స్వర్ణం సాధించాడు. అవార్డ్ గ్రహీతలకు రాష్ట్రపతి భవన్‌లో 17 జనవరి, 2025 (శుక్రవారం) ప్రత్యేకంగా ఏర్పాటు చేసి భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులను ఇవ్వనున్నారు.

# విరాట్ కోహ్లీకి టెస్ట్ జట్టు కెప్టెన్సీ..!

భారత టెస్ట్ జట్టు కెప్టెన్ గా విరాట్ కోహ్లీ ఎంపికయ్యే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. ప్రస్తుత కెప్టెన్ రోహిత్ శర్మ కెప్టెన్సీ బాధ్యతల కారణంగా రాణించలేకపోతున్నాడు.

స్వదేశంలో జరిగిన న్యూజిలాండ్ టెస్ట్ సిరీస్ లో కూడా రోహిత్ ఆకట్టుకోలేదు. ఇక ప్రస్తుతం జరుగుతున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో రోహిత్ పేలవంగా ఆడుతున్నాడు. హిత్ 15 ఇన్నింగ్స్‌లలో కేవలం 10.93 సగటుతో 164 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో ఒక హాఫ్ సెంచరీ ఉంది. ప్రస్తుతం ఆస్ట్రేలియాతో జరుగుతున్న సిరీస్ లో కేవలం 31 ??పరుగులే చేశాడు. ఒకసారి మాత్రమే రెండంకెల స్కోరు చేశాడు. దీంతో అతను టెస్ట్ జట్టు నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. కొందరైతే రిటైర్మెంట్ ప్రకటించాలంటున్నారు. భారత్ ప్రస్తుత సిరీస్ లో వెనకంజలో ఉంది. ఆస్ట్రేలియా2–1 ఆధిక్యంలో కొనసాగుతోంది. సిడ్నీలో జరిగే ఐదో టెస్ట్ లో భారత్ గెలవాలని పట్టుదలగా ఉంది. ఈ నేపథ్యంలోనే రోహిత్ శర్మ తన కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకునే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. చివరి టెస్ట్ లో రోహిత్ ఆడతాడా లేదా అనేది కూడా సందేహంగానే మారింది. చివరి టెస్ట్ లో రోహిత్ శర్మను ప్లేయింగ్ ఎలెవన్‌లో చేర్చుకుంటారా లేదా అని ధృవీకరించడానికి కోచ్ గౌతమ్ గంభీర్ నిరాకరించాడు. పిచ్ ను పరిశీలించి తుది జట్టును ప్రకటిస్తామని చెప్పాడు. దీంతో రోహిత్ ఆడడంపై సందిగ్ధత నెలకొంది.



ఆస్ట్రేలియాతో సిరీస్ తర్వాత రోహిత్ భారత టెస్ట్ జట్టు కెపెన్సీని వదులుకునే అవకాశం ఉంది. అలా అని వెంటనే రిటైర్మెంట్ ప్రకటించకపోవచ్చని జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి.

ఇప్పటికే జట్టులో నెలకొన్న ఉద్రిక్త వాతావరణాన్ని మరింతగా పెంచకుండా ఉండేందుకు రోహిత్ అలాంటి నిర్ణయాన్ని విరమించుకోవచ్చని తెలుస్తోంది. రోహిత్ వెంటనే రిటైర్మెంట్ తీసుకుంటే జట్టును అనిశ్చితి స్థితిలోకి నెట్టివేస్తుందన భావిస్తున్నారు. రోహిత్ కెప్టెన్సీ నుంచి తప్పుకుంటే విరాట్ కోహ్లీ నాయకత్వ పాత్రలో తిరిగి అడుగు పెట్టే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. అయితే ప్రస్తుతం కోహ్లీ కూడా భయంకరమైన ఫామ్ లో ఏమి లేదు.

# ఆస్ట్రేలియా తుది జట్టు ఇదే.. మిచెల్ మార్ష్ తప్పించిన కెప్టెన్..

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024–2025లో చివరి టెస్ట్ మ్యాచ్ సిడ్నీ వేదికగా జరగనుంది. ఇప్పటికే సిరీస్ లో ఆసీస్ 2–1తో ఆధిక్యంలో కొనసాగుతోంది.

జనవరి 3న ఐదో టెస్ట్ ప్రారంభం కానుంది.

ఈ మ్యాచ్ ఎలాగైనా గెలవాలని భారత్ పట్టుదలగా ఉంది. అటు చివరి మ్యాచ్ గెలిచి సిరీస్ కైవసం చేసుకోవాలని కంగారులు చూస్తున్నారు. తాజాగా ఐదో టెస్ట్ కు ఆస్ట్రేలియా ప్లేయింగ్ 11 నుంచి ఫామ్‌లో లేని మిచెల్ మార్ష్ తప్పించనున్నట్లు కెప్టెన్ పాట్ కమ్మిన్స్ ప్రకటించాడు. మిచెల్ మార్ష్ స్థానంలో వెబ్‌స్టర్ తీసుకుంటామని వెల్లడించాడు. 33 ఏళ్ల మార్ష్ నాలుగు టెస్టుల్లో ఏడు ఇన్నింగ్స్‌లలో 73 పరుగులు మాత్రమే చేశాడు. అందుకే కమిన్స్ అతన్ని తప్పించాలని కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మార్ష్ ఇప్పటివరకు సిరీస్‌లో కేవలం 33 ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేశాడు. కేవలం మూడు వికెట్లు మాత్రమే పడగొట్టాడు. "మా జట్టులో ఒక మార్పు ఉంది. మిచ్ మార్ష్ స్థానంలో బ్యూ వెబ్‌స్టర్ తీసుకున్నాం. అతను తగినంత పరుగులు చేయలేదని అతని తెలుసు" అని కమిన్స్ చెప్పాడు.

ఈ సిరిస్ కు ముందు నవంబర్‌లో ఇండియా %ూ%తో ఆడిన 31 ఏళ్ల వెబ్‌స్టర్ ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో 5247 పరుగులు, 148 వికెట్లు పడగొట్టాడు. ఇక భారత్ విషయానికొస్తే ఆకాశ్ దీప్ గాయం కారణంగా చివరి మ్యాచ్ కు దూరమయ్యాడు. అతని స్థానంలో రాణా లేదా ప్రసిద్ధ్ కృష్ణను తీసుకునే అవకాశం ఉంది. వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజాల్లో ఒకరు మాత్రమే తుది జట్టులో ఆడే అవకాశం ఉంది. సిడ్నీ టెస్ట్ కు శుభ్ మాన్ గిల్ ను జట్టులోకి వచ్చే అవకాశం ఉంది.



ఇక రోహిత్ శర్మ చివర టెస్ట్ ఆడడంపై కూడా సందిగ్ధత నెలకొంది. ఈ టెస్ట్ లో రోహిత్ శర్మ ఆడతాడా అని కోచ్ గంభీర్ ను ప్రశ్నించగా.. పిచ్ పరిశీలించి తుది జట్టు ప్రకటిస్తామని చెప్పాడు. రోహిత్ శర్మను విలేకరుల సమావేశానికి హాజరుకావడం లేదని అడిగినప్పుడు.. టాస్ సమయంలో ప్లేయింగ్ 11 ప్రకటిస్తాడని గంభీర్ చెప్పాడు. భారత్ ప్లేయింగ్ 11 లో యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్(%ష%)/ధృవ్ జురెల్, రోహిత్ శర్మ(సి), నితీష్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్/ రవీంద్ర జడేజా, రాణా/ప్రసిధ్ కృష్ణ, జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్ ఉండే అవకాశం ఉంది.

ఆస్ట్రేలియా ప్లేయింగ్ 11: ఉస్మాన్ ఖవాజా, సామ్ కొన్‌స్టాస్, మార్నస్ లాబుస్‌చాగ్నే, స్టీవెన్ స్మిత్, ట్రావిస్ హెడ్, బ్యూ వెబ్‌స్టర్, అలెక్స్ కారీ(%ష%), పాట్ కమిన్స్(%ఎ%), మిచెల్ స్టార్క్, నాథన్ లియోన్, స్కాట్ బోలాండ్.

# డ్రెస్సింగ్ రూమ్ విషయాలు బయటకు రావొద్దు..!

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న 5 మ్యాచ్ ల టెస్టు సిరీస్ భారత్ ఘోరంగా విఫలమవుతూ వస్తుంది. ముఖ్యంగా సీనియర్ ఆటగాళ్లు అన్నకున్న స్థాయిలో రాణించండంతో లేదు. జట్టు ఆట తీరుపై కోచ్ గౌతమ్ గంభీర్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలిసిందే. ఈ నేపథ్యంలోనే సెలక్షన్ కమిటీ, కెప్టెన్ రోహిత్ శర్మ, కోచ్ గంభీర్ కు మధ్య విభేదాలు తలెత్తిన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విషయమై గంభీర్ స్పందించాడు.

డ్రెస్సింగ్ రూమ్‌లో చర్చలు బయటకు రాకూడదని గౌతమ్ గంభీర్ గురువారం ఆటగాళ్లతో స్పష్టం చేశాడు. జట్టు సభ్యులతో మాట్లాడాని చెప్పాడు. డ్రెస్సింగ్ రూమ్ లో విభేదాలు అని వస్తున్న వార్తలు అవాస్తమని కొట్టిపడేశాడు. " కోచ్, ఆటగాళ్ల మధ్య చర్చలు డ్రెస్సింగ్ రూమ్‌లో ఉండాలి. కఠినమైన మాటలు. అవి కేవలం నిజం కాదు" అని ఆస్ట్రేలియాతో శుక్రవారం ఇక్కడ ప్రారంభమయ్యే భారత్ ఐదవ, చివరి టెస్టుకు ముందు ప్రీ–మ్యాచ్ ప్రెస్ మీట్‌లో గంభీర్ పేర్కొన్నాడు. నిజాయితీ గల వ్యక్తులు డ్రెస్సింగ్ రూమ్‌లో ఉండే వరకు భారత క్రికెట్ సురక్షితమైన చేతుల్లో ఉంటుందని తెలిపాడు. సీనియర్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, కెప్టెన్ రోహిత్ శర్మతో టెస్ట్ మ్యాచ్‌లను ఎలా గెలవాలనే వ్యూహాల గురించి తప్ప ఎలాంటి చర్చలు జరగలేదని గంభీర్ చెప్పాడు. "ప్రతి వ్యక్తికి ఏ ఎప్పుడు ఎలా ఆడాలో తెలుసు. మేము వారితో మాట్లాడాం. టెస్ట్ మ్యాచ్ ఎలా గెలవాలని మాత్రమే సంభాషించాం"



అని పేర్కొన్నాడు. పేసర్ ఆకాష్ దీప్ గాయంతో ఐదో టెస్ట్ ఆడడం లేదని గంభీర్ ధృవీకరించాడు. అయితే అతని స్థానంలో ఎవరిని తీసుకుంటారనేది చెప్పలేదు. కాగా

మెల్‌బోర్న్ బాక్సింగ్ డే టెస్ట్ లో ఒక స్థాయిలో మంచి స్థితిలో ఉన్న జట్టు 20 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయింది. దీంతో జట్టు సభ్యులపై గంభీర్ ఆగ్రహం వ్యక్త చేసినట్లు తెలిసిందే. ఇప్పటి వరకు జరిగింది చాలని అన్నట్లు తెలిసింది. అంతేకాదు.. ఆటగాళ్ల తప్పులను ఎత్తి చూపడానికి అతడు ఏమాత్రం వెనుకాడలేదని సమాచారం.

# క్రికెటర్ శుభ్ మన్ గిల్ తోపాటు ముగ్గురికి సీఐడీ నోటీసులు..

భారత క్రికెటర్ శుభ్ మన్ గిల్ కు సీఐడీ నోటీసులు ఇచ్చింది. గిల్ తో పాటు రాహుల్ తెవాటియా, మోహిత్ శర్మ, సాయి సుదర్శన్ కూడా నోటీసులు వచ్చాయి. రూ.450 కోట్ల చిట్–ఫండ్ పోంజీ స్కామ్‌కు సంబంధించి వీరికి నోటీసులు ఇచ్చింది సీఐడీ.

బీజెడ్ గ్రూప్ బ్యాంకుల కంటే అధిక వడ్డీ ఇస్తామని ప్రజలను మోసం చేసి రూ.6 వేల కోట్లను సేకరించి మోసం చేసింది. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే బీజెడ్ గ్రూప్ సీఈవో భూపేంద్ర సింగ్ ఝులాను గుజరాత్ సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు.

బీజెడ్ గ్రూప్ లో గుజరాత్ ఆటగాళ్లైన వీరు పెట్టుబడి పెట్టినట్లు తెలుస్తోంది. అందుకే శుభ్ మన్ గిల్, రాహుల్ తెవాటియా, మోహిత్ శర్మ, సాయి సుదర్శన్ కూడా నోటీసులు ఇచ్చారు. అహ్మదాబాద్ మిర్రర్ నివేదిక ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్‌కు నాయకత్వం వహిస్తున్న శుభమాన్ గిల్ ఈ కంపెనీలో రూ.1.95 కోట్లు పెట్టుబడి పెట్టాడు. మిగతా వారు అతని కంటే తక్కువ మొత్తంలో పెట్టుబడి పెట్టినట్లు తెలిసింది. ప్రస్తుతం సీఐడీ పోలీసులు భూపేంద్ర, సింగ్ ఝులా, రుషిక్ మెహతా బ్యాంకు ఖాతాలను పరిశీలిస్తున్నారు.

భూపేంద్ర సింగ్ ఝులా బ్యాంకు కంటే ఎక్కువ వడ్డీ ఇస్తామని చాలా మంది వద్ద డబ్బులు సేకరించారు. కొద్ది నెలల తర్వాత కంపెనీపై



అనుమానం రావడంతో పలువురు సీఐడీకి ఫిర్యదు చేశారు. సీఐడీ కేసు నమోదు చేసి విచారణ చేయగా.. రూ.450 కోట్ల కుంభకోణం బయటపడింది. ఈ కేసులో ఇప్పటి వరకు 10 మంది అరెస్ట్ అయ్యారు. కాగా శుభ్ మన్ గిల్ ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్నాడు. మిగతా క్రికెటర్లు ఇండియాలోనే ఉన్నట్లు తెలిసింది.

దీనిపై వారు ఇప్పటి వరకు స్పందించలేదు. వీరు వారి లాయర్లతో సంప్రదించి స్పందించే అవకాశం ఉంది. ప్రస్తుతం కేసు విచారణ దశ ఉందని ఓ అధికారి తెలిపారు.

# రోహిత్ అవుట్: అనఫిషియల్ రిటైర్మెంట్?: కేప్టెన్‌గా బుమ్రా

ప్రత్యేకించి– మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్స్‌లో ముగిసిన నాలుగో టెస్ట్ మ్యాచ్‌లో అవమానకర ఓటమిని చవి చూడాల్సొచ్చింది. ఈ బీజీటీ సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో మాత్రమే విజయం సాధించింది టీమిండియా. రెండో మ్యాచ్‌లో ఓడిపోయింది. మూడో టెస్ట్ డ్రాగా ముగియగా.. నాలుగో దాంట్లో మళ్లీ పాత పాటే పాడింది. పరాజయాలకు అలవాటు పడ్డామనే విషయాన్ని బహిర్గతం చేసింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ.. వంటి బ్యాటర్లు సైతం మట్టికరిచారీ గేమ్‌లో. ఈ పరిస్థితుల మధ్య చివరిదైన అయిదో టెస్ట్ మ్యాచ్ కోసం సన్నద్ధమౌతోంది భారత్. జనవరి 3వ తేదీన ఆరంభం కానుందీ గేమ్. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్స్ దీనికి వేదిక. ఇందులో గెలిస్తే గానీ సిరీస్ సమం కాదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఈ మ్యాచ్‌లో భారత్ విజయకేతనం ఎగురవేస్తుందను కోవడం అత్యాశే అవుతుంది. ఈ మ్యాచ్‌లో గెలిచి సిరీస్‌ను సమం చేయాలనే పట్టుదలతో ఉంది టీమిండియా. మెల్‌బోర్న్ నుంచి ఇప్పటికే సిడ్నీకి చేరుకుంది జట్టు. నెట్ సెషన్స్‌లో పాల్గొంటోంది. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్స్‌లో ముమ్మరంగా ప్రాక్టీస్ సాగిస్తోంది. జట్టు ప్లేయర్లందరూ అందుబాటులో ఉన్నారు. కఠోరంగా శ్రమిస్తోన్నారు. కాగా ఈ మ్యాచ్‌కు కొన్ని గంటల ముందు రోహిత్ శర్మ నిర్ణయం తీసుకున్నాడు. సిడ్నీ



మ్యాచ్ ఆడుకూడదని నిర్ణయించు కున్నాడు. డ్రెస్సింగ్ రూమ్‌కే పరిమితం కానున్నాడు. బోర్డర్– గవాస్కర్ సిరీస్‌లో వరుస వైఫల్యాల బారిన పడిన నేపథ్యంలో ఆతను ఈ నిర్ణయం తీసుకున్నాడనేది ప్రత్యేకించి చెప్పనక్కర్లేని విషయం. వ్యక్తిగత కారణాల వల్ల తొలి టెస్ట్‌లో ఆడలేదు. దానికి జస్‌ప్రీత్ బుమ్రా కేప్టెన్‌గా వ్యవహరించాడు. ఆ మ్యాచ్ గెలుచుకుంది టీమిండియా. రెండో టెస్ట్ మ్యాచ్ తొలి ఇన్నింగ్‌లో 3, మలి ఇన్నింగ్‌లో 6 పరుగులతో సరిపెట్టు కున్నాడు రోహిత్ శర్మ. ఆ మ్యాచ్‌ను 10 వికెట్ల తేడాతో కోల్పోవాల్సి వచ్చింది.

మూడో టెస్ట్ తొలి ఇన్నింగ్‌లో అతను చేసింది 10 పరుగులే. మ్యాచ్ డ్రా అవడంతో రెండో ఇన్నింగ్ ఆడాల్సిన అవసరం రాలేదు. నాలుగో టెస్ట్ మ్యాచ్ తొలి ఇన్నింగ్‌లో 3, రెండో ఇన్నింగ్‌లో 9 పరుగులకే వెనుదిరిగాడు. వరుస వైఫల్యాల నేపథ్యంలో తీవ్ర విమర్శలను ఎదుర్కొన్నాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**